విశాలాంధ్ర

ప్రకాశం
బాపట్ల

ఆదివారం 23 ఫిబ్రవరి 2025 8 పేజీలు

భూ అక్రమార్కులపై ఉక్కుపాదం

రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్‌పీ సిసోడియా

విశాలాంధ్ర - ఒంగోలు బ్యూరో : భూ అక్రమార్కులపై ఉక్కుపాదం మోపాలని రాష్ట్ర రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్‌పీ సిసోడియా తేల్చిచెప్పారు. చట్టానికి ఎవరూ అతీతం కాదని స్పష్టం చేసారు. శనివారం జిల్లా కలెక్టరు ఏ.తమీమ్ అన్సారియా, జాయింట్ కలెక్టరు ఆర్.గోపాలక్రిష్ణ, డీఆర్‌ఓ బి.చిన ఓబులేసులతో కలిసి రెవెన్యూ అధికారులతో ప్రకాశం భవనంలోని గ్రీవెన్సు హాలులో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. రీ సర్వే, ఆర్ఓఆర్ కేసులు, రెవెన్యూ సదస్సులు, గ్రీవెన్సు కార్యక్రమాలలో వచ్చిన రెవెన్యూ సంబంధిత ఆర్జీలను పరిష్కరిస్తున్న తీరుపై ఆరా తీసారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఆయా విషయాలను జాయింట్ కలెక్టరుకు వివరించారు. ఈ సందర్భంగా సిసోడియా మాట్లాడుతూ ఎన్నికలు, ప్రకృతి విపత్తుల సమయాలలో రెవిన్యూ సిబ్బంది చిత్తశుద్ధి, అంకిత భావం, సమర్థవంతంగా పనిచేస్తేనే గుర్తింపు ఉందన్నారు. రెవెన్యూ సంబంధిత సమస్యల పరిష్కారంలో కూడా అదేవిధంగా పనిచేయాలని ఆయన స్పష్టం చేసారు. రెవెన్యూ శాఖ ప్రతిష్ట కోల్పోయేలా ఎవరైనా ప్రవర్తిస్తే సహించబోనన్నారు. ముఖ్యంగా గ్రీవెన్సు కార్యక్రమాలలో వస్తున్న అర్జీలలో 60 శాతం వరకూ రెవెన్యూ సంబంధిత సమస్యలనే ప్రజలు ప్రస్తావిస్తున్నారన్నారు. పరిష్కరించదగిన సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఆయన ఆదేశించారు. తమ స్థాయిలో పరిష్కరించలేని సమస్యలైతే అదే విషయాన్ని ప్రజలకు తెలియజేయాలని దిశానిర్దేశం చేసారు. సహేతుకంగా పరిష్కరించడం ద్వారా అర్జీలు రీఓపెన్ కాకుండా చూడాలన్నారు. ప్రజలు ప్రస్తావించిన సమస్యలపై తహశీల్దారులకు స్పష్టమైన అవగాహన ఉండాలన్నారు. ప్రభుత్వ భూములను అక్రమించే వారిపై కఠినంగా వ్యవహరించాలని ఆయన చెప్పారు. కేవలం వీఆర్‌ఓ నివేదిక పైనే ఆధారపడకుండా రెవెన్యూ ఇన్స్పెక్టర్ నిత్యం ఫీల్డ్‌లో ఉండేలా చూడాలని జిల్లా అధికారులను ఆదేశించారు. తహశీల్దారులు కూడా ఎల్లప్పుడూ మండల కేంద్రంలోనే ఉండాలని ఆయన స్పష్టం చేసారు. సర్వే శాఖలో తగినంత సిబ్బంది ఉన్నందున విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే సహించబోనన్నారు. ప్రస్తుతం జిల్లాలో అందుబాటులో ఉన్న 120 డ్రోన్ల ద్వారా రీసర్వే, జాయింట్ ఎల్‌పీఎంల పరిష్కారాన్ని మిగతా 2లో ...

నీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపట్టాలి

మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి

విశాలాంధ్ర-కొండపి : కొండపి నియోజకవర్గంలో అన్ని గ్రామాలకు ఇబ్బంది లేకుండా మంచినీరు సరఫరా చేయాలని సంబంధిత నీటిపారుదల శాఖ అధికారులను రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి ఆదేశించారు. శనివారం తూర్పునాయుడుపాలెంలోని క్యాంపు కార్యాలయంలో మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. మంత్రి మాట్లాడుతూ.. అన్ని చెరువులలో పూర్తి స్థాయి నీటి సామర్థ్యం మేరకు నీటిని నిల్వ చేయాలన్నారు. నియోజకవర్గంలో ఎంత నీరు అవసరం ఉంది సంబంధిత విషయాలను నీటి పారుదల మిగతా 2లో ...

మానవత్వం చాటుకున్న 'గొట్టిపాటి లక్ష్మీ' 6లో

ఉన్నతాధికారులకు ఏపీయూడబ్ల్యూజే డైరీలు అందజేత

విశాలాంధ్ర-ఒంగోలు : ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఏపీయుడబ్ల్యూజే) రాష్ట్ర డైరీలను శనివారం రెవిన్యూ ప్రిన్సిపల్ సెక్రటరీ సిసోడియా, కలెక్టర్ తమీమ్ అన్సారియా, జాయింట్ కలెక్టర్ గోపాల కృష్ణ, ఎస్పీ ఏఆర్ దామోదర్‌లను వారి కార్యాలయాల్లో యూనియన్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి అందజేయడం జరిగింది. ఎస్పీ దామోదర్ యూనియన్ డైరీని క్షుణ్ణంగా అధ్యయనం చేశారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఐవీ సుబ్బారావు ఆధ్వర్యంలో జరుగుతున్న కార్యక్రమాలను ఎస్పీ దామోదర్ ప్రశంసించారు. ఐజేయు జాతీయ అధ్యక్షులు కె.శ్రీనివాస రెడ్డి అలాగే యూనియన్ నాయకులతో వ్యక్తి గతంగా తనకు చిరకాలంగా పరిచయాలు వున్నాయని ఎస్పీ దామోదర్ ఈ సందర్భంగా జిల్లా మిగతా 2లో ...

ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ను గెలిపించాలి 5లో
ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్

భూగర్భ జలాల పెంపునకు ఇంకుడు గుంతలు

కలెక్టర్ జె.వెంకటమురళి

విశాలాంధ్ర - బాపట్ల : భూగర్భ జలాల పెరుగుదలకు అంగన్వాడీ కేంద్రాల వద్ద ఇంకుడు గుంతలు నిర్మించాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు. భూగర్భ జలాల పెరుగుదలపై సంబంధిత శాఖల అధికారులతో శనివారం స్థానిక కలెక్టరేట్ ఛాంబర్‌లో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. జలవనరులను సంరక్షించడానికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని కలెక్టర్ చెప్పారు. వర్షపునీటిని ఒడిసిపట్టేందుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. ప్రభుత్వ భవనాలపై కురిసే వర్షపు నీరు నేరుగా భూమిలోకి వెళ్లేలా ఇంకుడు గుంతలు నిర్మించాలన్నారు. ప్రజా ప్రయోజనం కొరకు ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను అధికారులు చేరుకోవాలన్నారు. స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడిచే ప్రతి అంగన్వాడి కేంద్రం వద్ద ఇంకుడు గుంతల నిర్మాణాలపై ఆయన ఆరా తీశారు. 261 ఇంకుడు గుంతలు నిర్మాణానికి ప్రభుత్వం లక్ష్యంగా ఇచ్చిందని, అందులో 112 పూర్తకాగ, 129 నిర్మాణంలో ఉన్నాయన్నారు. మిగిలిన 18 ఇంకుడు గుంతల నిర్మాణాలకు భూసేకరణ చేపడుతున్నామని కలెక్టర్‌కు ఎస్ఈ పంచాయతీరాజ్ వివరించారు. నిర్దేశిత లక్ష్యాలను యుద్ధ ప్రాతిపదికన ఈ నెలాఖరుకు పూర్తి చేయాలని పంచాయతీరాజ్ ఎస్.ఈని ఆయన ఆదేశించారు. అంగన్వాడి కేంద్రాల్లో 190 మరుగుదొడ్ల నిర్మాణాలకు ప్రభుత్వం లక్ష్యాలను ఇచ్చిందన్నారు. అందులో లక్ష్యాలను పూర్తి చేయడమైనదని గ్రామీణ నీటి సరఫరా అధికారులు జిల్లా కలెక్టర్ వివరించారు. అదేవిధంగా మంచినీటి సరఫరాలో ఇచ్చిన లక్ష్యాలను కూడా పూర్తి చేసామని ఆయన దృష్టికి తీసుకువచ్చారు. పెండింగ్ పనులు ఉంటే వాటిని ఈ నెలాఖరుకు పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. అందులో 46 కనెక్షన్లకు సర్వీస్ వైర్ ఏర్పాటు చేయగా, మిగిలిన 27 కనెక్షన్లను ఈనెలాఖరికి పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను ఈ నెలాఖరులోపు పూర్తి చేసి నివేదిక అందించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో స్త్రీ, శిశు సంక్షేమ శాఖ పిడి ఉమా, పంచాయతీరాజ్ ఇంచార్జి ఎస్ఈ

స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్

విశాలాంధ్ర-పెద్ద దోర్నాల : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా దోర్నాల పంచాయతీ కార్యదర్శి శివ కోటేశ్వరరావు శనివారం దోర్నాల గ్రామ పంచాయతీ పరిధిలో ప్రతి రోజు ఇంటి ఇంటికి చెత్త సేకరణలో భాగంగా ప్రతి ఒక్కరికి తడి చెత్త - పొడి చెత్త మరియు హానికరమైన చెత్త వేరు వేరుగా చెత్త రిక్షాలో వేయాలి.వేసిన చెత్తను క్లాప్ మిత్రాలు(హరిత రాయబారులు) వారితో (చెత్తనుండి సంపద తయారీ కేంద్రం) నకు తరలించి తడి చెత్తను వర్మీ కంపోస్ట్‌గా తయారు చేసి. పొడి చెత్తను వేరు చేసి.ప్రతి గురువారం వర్మీ, పొడి చెత్తను అందుబాటులో ఉన్న నిమిత్తం సేల్ చేయబడునని పంచాయతీ కార్యదర్శి శివ కోటేశ్వరరావు ప్రతి ఇంటికి వెళ్లి, బజార్లో ప్రతి కొట్టుకు తిరిగి యజమానులకు తెలిపారు.

విద్యార్థిని పరామర్శించిన ఏఐఎస్ఎఫ్ నాయకులు

విశాలాంధ్ర-ఒంగోలు : వేడిపాలు ఒంటిమీద పడి చికిత్సపొందుతున్న గురుకుల పాఠశాల విద్యార్థిని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పవన్‌కళ్యాణ్, రామాంజిలు శనివారం పరామర్శించారు. ఇటీవల టంగుటూరులో గురుకుల పాఠశాలలో చదువుతున్న ఐదో తరగతి విద్యార్థి మధు హాస్టల్లో పనిచేస్తున్న తరుణంలో శరీరంపై వేడి పాలుపడి శరీర గాయాలు పాలయిన విషయం పాఠకులకు విధితమే. ప్రస్తుతం విద్యార్థి ఒంగోలు కిమ్స్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు.

మహాశివరాత్రికి ఏర్పాట్లు

విశాలాంధ్ర-సీఎస్ పురం : మిట్టపాలెం నారాయణస్వామి దేవస్థానం నందు మహాశివరాత్రి సందర్భంగా భక్తులకు ఎటు వంటి ఇబ్బందులు లేకుండా అధికారుల సూచనలతో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు దేవస్థానం కార్యనిర్వాహణాధికారి శ్రీగిరిరాజు నరసింహబాబు తెలిపారు. శనివారం దేవస్థానం ఆవరణలో మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. ఇఓ నరసింహబాబు మాట్లాడుతూ మహాశివరాత్రి భక్తులకు దర్శన ఏర్పాట్లు, క్యూలైన్లు, తాగునీటి వసతి, భోజనవసతి, పార్కింగ్ సదుపాయం, విద్యుత్తు అన్ని ఏర్పాట్లను చేస్తున్నట్లు ముఖ్యంగా దర్శన సమయంలో భక్తులకు ఇబ్బందులు లేకుండా ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేశామన్నారు. పామూరు సీఐ భీమానాయక్ మాట్లాడుతూ భక్తులకు ఇబ్బందులు లేకుండా దేవస్థానం వారికి పోలీసువారికి సహకరించాలన్నారు. కనిగిరి ఆర్టీసీ డిపోమేనేజర్ షయానాబేగం మాట్లాడుతూ కనిగిరి డిపోనుండి 25 ప్రత్యేక బస్సులు నారాయణస్వామి, భైరవకోనకు వేస్తున్నట్లు అవసరమైన పక్షంలో మరికొన్ని బస్సులు వేస్తామనిన్నారు. ఈ సమావేశంలో ధర్మకర్త కె.చిన ఆదినారాయణ, స్థానిక యస్ఐ ఆర్.సుమన్, డాక్టర్ రాజేష్, విద్యుత్తు యల్ఐ కరుణాకర్ పాల్గొన్నారు.

ఏపీయూడబ్లూజే డైరీలు అందజేత

(మొదటిపేజీ తరువాయి)

యూనియన్ నాయకులతో ప్రస్తావించడం జరిగింది. కలెక్టర్ తమీమ్ అన్సారియా, ఎస్పీ దామోదర్‌లను కలిసిన వారిలో యూనియన్ రాష్ట్ర నాయకులు ఏ.సురేష్, జిల్లా అధ్యక్షులు ఎన్‌వి రమణ, కార్యదర్శి డి.కనకయ్య, ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బి.వెంకట రావు,కార్యదర్శి ఈ.శంకర్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ మారెళ్ళ మురళీ, జిల్లా నాయకులు పగడాల శ్రీనివాస్, కోసూరి శ్రీనివాస్, రంగారావు, కోటిరెడ్డి, పట్నం శ్రీనివాసులు, విజయ్ కుమార్, రాజా వున్నారు.

నీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపట్టాలి

(మొదటిపేజీ తరువాయి)

అధికారులను మంత్రి అడిగి తెలుసుకున్నారు. నీరు వృథా, చెరువులలో నీరు లీకేజీ కాకుండా అవసరమైన చర్యలు తీసు కోవాలన్నారు. రైతులలో సాగు నీటి వినియోగంపై అవగాహన కల్పించాలని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు.

ఒంగోలు తహసీల్దార్ ఆఫీసులో రికార్డు ట్యాంపరింగుపై విచారణ జరిపించండి

విశాలాంధ్ర-ఒంగోలు : ఒంగోలు తహసీల్దార్ కార్యాలయంలో డీకే రిజిస్టర్లను ట్యాంపర్ చేశారనే ఫిర్యాదుపై విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని రెవెన్యూ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ రాంప్రకాష్ సిసోడియా జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియాను ఆదేశించారు. శనివారం ఒంగోలు వచ్చిన రెవెన్యూ స్పెషల్ చీఫ్ సెక్రటరీ రాంప్రకాష్ సిసోడియాను బీసీ సంక్షేమ సంఘం ప్రకాశం జిల్లా అధ్యక్షుడు బంక చిరంజీవి కలెక్టరేట్లో కలిశారు. ఒంగోలు తహసిల్దార్ కార్యాలయంలో డీకే రిజిస్టర్ ట్యాంపర్ అయినట్లుగా అప్పటి తహసిల్దార్ కొండారెడ్డి చిరంజీవి ఇచ్చిన ఎండార్స్మెంటులను బంక చిరంజీవి స్పెషల్ చీఫ్ సెక్రటరీకి అందజేశారు. తన కస్టడీలో ఉండాల్సిన రికార్డు ట్యాంపర్ అయినట్టుగా ఎండార్స్మెంట్ ఇచ్చిన తహసిల్దార్ కొండారెడ్డి చిరంజీవి, రికార్డు ట్యాంపర్ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేయకపోవడం అనేక అనుమానాలకు అవకాశం కల్పిస్తుందన్నారు. ఆఫీసులో రికార్డుల్ని దారిని పోయే వ్యక్తులు ట్యాంపర్ చేసే అవకాశం లేదన్నారు. ఇంటి దొంగలే రికార్డు ట్యాంపర్ చేయడంతో, తహసిల్దార్ కొండారెడ్డి చిరంజీవి పోలీసులకు ఫిర్యాదు చేయలేదని బంక చిరంజీవి సిసోడియాకు ఫిర్యాదు చేశారు. అలాగే కొందరు రెవెన్యూ ఉద్యోగస్తులు ఆదాయానికి మించిన ఆస్తులు కలిగి ఉన్నారని, అసైన్మెంట్ భూములకు తమ కుటుంబ సభ్యుల పేరుతో తమ బంధువుల పేరుతో పట్టాలు తీసుకుంటున్నారని చిరంజీవి సిసోడియ దృష్టికి తీసుకువచ్చారు. సంతనూతలపాడు ఒంగోలు మండలాలలో ఖరీదైన ప్రభుత్వ భూముల్లో మంజూరైన ఇళ్ళ పట్టాల జాబితాలో రెవెన్యూ ఉద్యోగుల కుటుంబ సభ్యుల పేర్లు నమోదైన వివరాలను చిరంజీవి సిసోడియాకు అందించారు. తప్పుడు పద్ధతుల్లో డీకే పట్టారు పొందటమే కాకుండా, ఈ పంటలకు పొజిషన్ చూపించాలని రెవిన్యూ ఉన్నత అధికారులపై కోర్టులో వేసిన కేసులను చిరంజీవి. ప్రస్తుత కలెక్టర్ తమీమ్ అన్సారియా వద్ద ఢఫేదార్‌గా పని చేస్తున్న పోలా శ్రీనివాసులు నిజానికి జూనియర్ అసిస్టెంట్ అని సిసోడియాకు తెలిపారు. కలెక్టర్ ఢఫేదార్‌గా రెవిన్యూ అధికారులను ప్రభావితం చేసేందుకు పోలా శ్రీనివాసులు ఢఫేదార్ గా కొనసాగుతూ, రెవెన్యూ రికార్డుల ట్యాంపరింగ్, డీకే పట్టాల కుంభకోణం ఘటనకు కేంద్ర బిందువు అయ్యాడన్నారు. రెవిన్యూ ఆఫీసుల్లో ఉద్యోగాలు ఇప్పిస్తామని నిరుద్యోగ యువతను కూడా మోసగిస్తున్నారని, ఈ క్రమంలో ఒంగోలు వన్ టౌన్ లో నమోదైన క్రిమినల్ కేసు ఎఫ్ఐఆర్ కాపీని బంక చిరంజీవి స్పెషల్ చీఫ్ సెక్రటరీ సిసోడియాకు ఇచ్చారు. స్పెషల్ చీఫ్ సెక్రటరీగా తాను అనేక జిల్లాల్లో పర్యటించారని, తనకు ఇలాంటి అనైతికమైన నేరానికి సంబంధించిన ఫిర్యాదు అందలేదని, తక్షణమే విచారణ జరిపించి నివేదిక ఇవ్వాలని కలెక్టర్ అన్సారియాను ఆదేశించారు.

ఏకేయూ డిగ్రీ పరీక్షల ఫలితాలు విడుదల

విశాలాంధ్ర-ఒంగోలు : ఆంధ్ర కేసరి విశ్వ విద్యాలయం పరిధిలో ఉన్న ఉమ్మడి ప్రకాశం జిల్లా లోని 88 డిగ్రీ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు నవంబర్ - 2024లో నిర్వహించిన రెండో సెమిస్టర్ పరీక్షలకు సంబంధించిన ఫలితాలను ఏ.కే.యూ. వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డి.వి.ఆర్. మూర్తి,రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి.హరిబాబు తదితరులు శనివారం లాంఛనంగా విడుదల చేశారు. ఆయా కళాశాలల నుంచి మొత్తం 6807 మంది విద్యార్థులు నమోదు కాగా, 6019 మంది విద్యార్థులు మాత్రమే పరీక్షలకు హాజరయ్యారు. వీరిలో 2780 మంది విద్యార్థులు 46.19 శాతం మేరకు ఉత్తీర్ణత సాధించినట్లు వి.సి.ప్రొఫెసర్ మూర్తి విలేఖరులకు తెలిపారు.బి.ఏ హానర్స్ విభాగంలో మొత్తం 321 మందికి 141మంది, బి.కాం. కంప్యూటర్ అప్లికేషన్స్ విభాగంలో 2253 మందికి 1106 మంది, బి.కాం.జనరల్ విభాగంలో 79 మందికి 25 మంది, బి.వొకేషనల్ విభాగంలో 31 మందికి నలుగురు, బి.ఎస్సీ హానర్స్ విభాగంలో 2498 మందికి 1033 మంది, బి.బి.ఏ. విభాగంలో 66 మందికి 35 మంది, బి.సి.ఏ. విభాగంలో 771 మందికి 436 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు ఏ.కే.యూ అదనపు పరీక్షల నియంత్రణ అధికారిణి డాక్టర్ అంచుల భారతీ దేవి విలేఖర్లకు తెలిపారు. ఈ ఫలితాలను యూనివర్శిటీ రిజల్ట్స్ లింకు ద్వారా తెలుసుకోవచ్చునని ఆమె పేర్కొన్నారు. వి.సి.ప్రొఫెసర్ డి.వి.ఆర్.మూర్తి విలేఖరులతో మాట్లాడుతూ ప్రస్తుతం మూడో సెమిస్టర్ పరీక్షల ఫలితాలను విడుదల చేయడం జరిగిందన్నారు.

బాధితులకు అండగా ఉంటాం : రవిబాబు

విశాలాంధ్ర-ఒంగోలు : ఒంగోలు నగరంలో ఉన్న 9 డివిజన్‌లో నివాసలను కోల్పోయిన బాధితులకు వైసీపీ అండగా ఉంటుందని వైసీపీ ఒంగోలు నియోజక వర్గం ఇన్‌ఛార్జ్ చుండూరి రవిబాబు హామీ ఇచ్చారు. ఒంగోలులోని కొత్తపట్నం రోడ్డులో ఎఫ్‌సిఐ గూడమ్స్ ఎదురుగా ఉన్న రోడ్‌లో ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ వారు తొలగిస్తున్న ఆక్రమణలను చుండూరి రవిబాబు శనివారం పరిశీలించారు. ఇళ్లు, నివాసాలు కోల్పోయిన బాధితులతో మాట్లాడి పరామర్శించారు. వారికి భరోసా కల్పిస్తూ వారికి అవసరమైన సమయంలో వారి వెంట వైస్ ఆర్ సీ పీ పార్టీ నాయకులు ఉంటారని తెలిపారు.

నారాయణ స్వామి దేవస్థానంలో పూజలు

విశాలాంధ్ర-సీఎస్‌పురం : మండలంలోని మిట్టపాలెం నారాయణ స్వామి దేవస్థానంలో శనివారం కదిరి బాబురావు విద్యాసంస్థలు సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ కదిరి పార్థసారథి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ షేక్ బుజ్జి,ఉప సర్పంచ్ టి. బాబూరావు, మాజీ ఎంపీటీసీ మూరం కాశిరెడ్డి,సంగిశెట్టి పీరయ్య, టి.లక్ష్మి నారాయణ, నున్నా నారాయణ,తదితరులు పాల్గొన్నారు.

భూ అక్రమార్కులపై ఉక్కుపాదం

(మొదటిపేజీ తరువాయి)

వేగవంతం చేయాలన్నారు. ప్రైవేటు భూ యజమానులను 22(ఎ) జాబితాలో చేర్చడం ద్వారా ఇబ్బందులకు గురిచేయడం సరికాదన్నారు. ఇలాంటి భూముల కేసులను జిల్లా స్థాయి కమిటీలో చర్చించాలని చెప్పారు. ప్రభుత్వ భూములు మాత్రం ఎట్టి పరిస్థితిలోనూ అన్యాక్రాంతం కాకుండా చూడాలని ఆయన స్పష్టం చేసారు. గ్రామ స్థాయిలోని వీఆర్ఓలు ఈ విషయంలో ఎట్టి పరిస్థితిలోనూ అన్యాక్రాంతం కాకుండా చూడాలని ఆయన స్పష్టం చేసారు. గ్రామ స్థాయిలోని వీఆర్ఓలు ఈ విషయంలో అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. కోర్టు కేసులు, లోక్ అదాలత్ కేసులను పర్యవేక్షిస్తూ సత్వరమే పరిష్కారమయ్యేలా అవసరమైన పిటీషన్లు సమర్పించాలని చెప్పారు. దీనిపై కలెక్టరు స్పందిస్తూ గ్రీవెన్స్ అర్జీల పరిష్కారంలో నాణ్యతకు ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. రెవెన్యూ సదస్సులలో వచ్చిన అర్జీలను మార్చి మొదటి వారం నాటికి పూర్తి స్థాయిలో పరిష్కరిస్తామని చెప్పారు. తమరి ఆదేశాలు, సూచనల మేరకు రెవెన్యూ సమస్యలను పరిష్కరిస్తామని, ఏమైనా సందేహాలు వుంటే తమ దృష్టికి తీసుకు వస్తామని సిసోడియాకు తెలిపారు. ఈ సమావేశంలో ఒంగోలు, కనిగిరి ఆర్డీవోలు లక్ష్మి ప్రసన్న, కశవర్ధన్ రెడ్డి, స్పెషల్ డిప్యూటి కలెక్టర్లు, రిజిస్ట్రేషన్ శాఖ డీఐజీ పుష్పలత, జిల్లా రిజిస్ట్రార్ ఏ. బాలాంజనేయులు, సర్వే శాఖ సహాయ సంచాలకులు గౌస్ బాష, హౌసింగ్ పీడీ శ్రీనివాస ప్రసాదు. అసిస్టెంట్ ఫారెస్ట్ కన్జర్వేటర్ ఆఫీసర్ శ్రీనివాసరావు, తహసిల్దార్లు, మండల సర్వేయర్లు పాల్గొన్నారు. అనంతరం ఒంగోలు నగర శివారు లోని ఎన్ అగ్రహారం గ్రామంలో గతంలో పేదలకు కేటాయించిన ఇళ్ళ స్థలాల లే అవుట్ ని సిసోడియా పరిశీలించారు. దీనికి సంబంధించిన వివరాలను జాయింట్ కలెక్టరు ఆయనకు వివరించారు. ఈ సందర్భంగా వారి వెంట హౌసింగ్ శ్రీనివాస ప్రసాద్, ఆర్డీవోలు లక్ష్మి ప్రసన్న, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర రావు, తహసిల్దార్ వాసు, ఇతర అధికారులు ఉన్నారు.

భూ అక్రమాలపై ఆరా : ఒంగోలు, పరిసర ప్రాంతాలలో నకిలీ డాక్యుమెంట్లు, స్టాంపులు, ఫోర్జరీ సంతకాలతో రెండేళ్ళ క్రితం వెలుగుచూసిన భూ అక్రమాలపై సిసోడియా ఆరా తీసారు. జిల్లా కలెకర్టు శ్రీమతి వి. తమీమ్ అన్సారియా. ఎస్పీ ఏ.ఆర్.దామోదర్, జాయింట్ కలెక్టరు ఆర్.గోపాలకృష్ణతో ప్రకాశం భవనంలో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ అక్రమాలపై ఇప్పటికే ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఏర్పడినందున ఎన్ని కేసులు నమోదు అయ్యాయి, వాటి దర్యాప్తు పురోగతి, చార్జి షీటు దాఖలు, తదితర అంశాలపై ఆయన ఆరా తీసారు. ఈ కేసులకు సంబంధించిన స్థలాలు, వ్యవసాయ భూములపై రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్స్, ఇతర పత్రాలను పరిశీలించి వాటికి సంబంధించిన వాస్తవ యజమానులను, డాక్యుమెంట్లను గుర్తించాలన్నారు. స్థలాలకు ఫేక్ డాక్యుమెంట్స్ ఎవరు సృష్టించారో ఆధారాలను సేకరించాలని ఆదేశించారు. ఇందుకోసం లి రెవిన్యూ, పోలీసు, మున్సిపల్, పంచాయతి రాజ్ శాఖలు సమన్వయంతో పనిచేయాలని సిసోడియా చెప్పారు. సిట్ పరిధిలోకి రాని కేసులను తొలగించాలని, మిగతా కేసులలో విచారణ వేగవంతం చేయాలని దిశా నిర్దేశం చేసారు. దీనిపై కలెక్టరు మాట్లాడుతూ 15 రోజులలోగా సంబంధిత అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తానని తెలిపాడు. ఈ సమావేశంలో రిజిస్ట్రేషన్ శాఖ డీఐజీ పుష్పలత, జిల్లా రిజిస్ట్రార్ ఏ. బాలంజనేయులు, ఆర్డీవో లక్ష్మి ప్రసన్న, ఒంగోలు డీఎస్పీ ఆర్.శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్ రావు, పలువురు సీఐలు, ఎంఆర్ఓ వాసు పాల్గొన్నారు.

శివరాత్రికి ప్రత్యేక బందోబస్తు

మార్కాపురం డీఎస్పీ డాక్టర్ యు.నాగరాజు

విశాలాంధ్ర-పెద్ద దోర్నాల : మహాశివరాత్రి పండగను పురస్కరించుకొని శ్రీశైలం వెళ్లే యాత్రికులకు ఎటువంటి ఇబ్బందులు జరగకుండా బందోబస్తును ఏర్పాటు చేసినట్లు మార్కాపురం డీఎస్పీ డాక్టర్ యూ.నాగరాజు తెలిపారు. శనివారం మండల కేంద్రమైన దోర్నాల్లోని స్థానిక పోలీస్ స్టేషన్లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మహాశివరాత్రి పండుగను పురస్కరించుకొని శ్రీశైలం వెళ్లే యాత్రికులకు, ఎటువంటి ఇబ్బందులకు గురి కాకుండా పోలీస్ బందోబస్తులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దోర్నాల నుండి శ్రీశైలం వెళ్లేందుకు ఫోర్ వీలర్స్ వాహనాలను, శ్రీశైలం వెళ్లకుండా, ట్రాఫిక్ ఎటువంటి ఇబ్బందులు జరగకుండా తగు జాగ్రత్త చర్యలు తీసుకొని, ముందస్తుగానే పండగ రోజు ముందే వాహనాలను దోర్నాల లో నిలిపివేసినట్లు తెలిపారు. అలాగే పండగ రోజు పెద్ద పెద్ద వాహనాలను కుంట నుండి, వయా గిద్దలూరు నంద్యాల మీదుగా ట్రాఫిక్ ను వాహనాలు వెళ్లే విధంగా ఏర్పాటు చేసున్నట్లు తెలిపారు. అలాగే శ్రీశైలం ఘాట్ రోడ్లో ఎటువంటి ట్రాఫిక్ ఇబ్బంది కలగకుండా అక్కడక్కడ మొబైల్ పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేయుటకు తెలిపారు. అలాగే మూడు క్రేన్లను అందుబాటులో ఉండేటట్లు తెలిపారు. పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి, ట్రాఫిక్ ఎటువంటి ఇబ్బంది కలగకుండా జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. డి.ఎస్.పి, నలుగురు సిఐలు, ఎస్ఐలు, ఏఎస్ఐలు, 200 మంది పోలీస్ సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేసి, ట్రాఫిక్ ఎటువంటి అంతరాయం కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పండుగ రోజు, శ్రీశైలం ట్రాఫిక్ దృష్ట్యా, ఎటువంటి ఇబ్బందులు జరగకుండా, తగు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. వాహనాలు నిలుపుదలకు తగు పార్కింగ్ ప్రదేశాలను, పరిశీలించారు. దోర్నాల ఎస్సై వి.మహేష్, పాల్గొన్నారు.

గంజాయి విక్రయిస్తున్న నలుగురి అరెస్టు

విశాలాంధ్ర-ముండ్లమూరు : గంజాయి అమ్ముతున్న నలుగురు నిందితులను అరెస్టు చేసి దర్శి కోర్టులో హాజరు పరుస్తున్నట్లు దర్శి డీఎస్పీ లక్ష్మీనారాయణ తెలిపారు. ముండ్లమూరు పోలీస్‌స్టేషన్‌లో శనివారం విలేకరుల సమావేశంలో డీఎస్పీ ఆయన మాట్లాడుతూ శుక్రవారం సాయంత్రం నాలుగు గంటల సమయంలో మండలంలోని వేంపాడు గ్రామం వద్ద ఆంజనేయ స్వామి గుడి వద్ద గంజాయి అమ్ముతున్న ముద్దాయిలైన ఈదర గ్రామానికి చెందిన జడ లక్ష్మీనారాయణ(ఈదర) బాపట్ల జిల్లా, మార్టూరు మండలం, నాగరాజు పల్లి గ్రామానికి చెందిన జడ శ్రీహరి, బాపట్ల జిల్లా, మార్టూరు మండలం' నాగరాజు పల్లి గ్రామానికి చెందిన మొగిలి వంశీ, బాపట్ల జిల్లా, మార్టూరు మండలం, ఉప్పు శివ, గోపాల్ నా రాజు పల్లి రోడ్డు సెంటర్ సంపత్ నగర్ మార్టూరు, నలుగురు నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. లక్ష్మీనారాయణపై గతంలో మార్టూరు, చీరాల వన్ టౌన్, నరసరావుపేట టూ టౌన్ పోలీస్ స్టేషన్లో గంజాయి కేసులు నమోదు అయ్యాయని, ఉప్పు శివ, గోపి మీద కూడా వేటపాలెం పోలీస్ స్టేషన్లో గంజాయి కేసు నమోదు అయి ఉన్నాయని, నిందితుడు శ్రీహరిపై కూడా గతంలో మార్టూరు పోలీస్ స్టేషన్లో మూడు వివిధ కేసుల్లో నమోదు కాబడి ఉన్నవి, తాజాగా వారు గత కొంతకాలంగా సామర్ల కోటకు చెందిన ఓ వ్యక్తి దగ్గర నుండి గంజాయి కొనుగోలు చేసి బాపట్ల జిల్లాలోని మార్టూరు, ప్రకాశం జిల్లాలోని పలు ప్రాంతాల వారికి తెలిసిన వ్యక్తుల ద్వారా గంజాయి అమ్ముతున్నారని, దర్శి సీఐ వై రామారావు, ముండ్లమూరు ఎస్ఐ నాగరాజులకు సమాచారం రావడంతో వారి కదలికలపై నిఘా ఉంచగా మార్టూరు నుండి నలుగురు నిందితులను మండలంలోని ఈదర గ్రామానికి వచ్చి అక్కడనుండి ఒంగోలుకి వెళుతున్న సమయంలో మండలంలోని వేంపాడు గ్రామం జంక్షన్ వద్ద ముళ్ళమూరు ఎస్సై వారి సిబ్బంది నిందితులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి నాలుగు కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్నారని, తదుపరి దర్శి సిఐ వై రామారావు కేసు దర్యాప్తు చేపట్టి ఎన్ డిపిఎస్ యాక్ట్ కింద నిందితులను దర్శి కోర్టులో హాజరు పరిచి రిమాండ్‌కు పంపుతున్నట్లు తెలిపారు. నిందితులను చాకచక్యంగా పట్టుకున్న దర్శి సిఐ వై రామారావు, ముళ్ళమూరు ఎస్సై వై నాగరాజు, ముండ్లమూరు హెచ్‌ఎస్‌సి బి.వెంకటేశ్వర్లు, ముండ్లమూరు పిసి మహేష్, హోంగార్డు కాసిం లను మరియు ముళ్ళమూరు పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్, దర్శి డిఎస్పి బి లక్ష్మీనారాయణ అభినందించి రివార్డులు ప్రకటించారు.

మహా శివరాత్రికి శ్రీశైలం వెళ్లే యాత్రికులకు బస్సు సౌకర్యం

మార్కాపురం డీఎం నరసింహులు

విశాలాంధ్ర-పెద్ద దోర్నాల : ఈ నెల 25 వ తారీకున ఉదయం నుంచే మార్కాపురం రైల్వే స్టేషన్ నుండి శ్రీశైలానికి ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసినట్లు మార్కాపురం ఆర్టీసీ డిపో మేనేజర్ నర్సింలు తెలిపారు. మార్కాపురం ఆర్టీసీ డిపో నుండి శ్రీశైలానికి ప్రయాణించేందుకు ప్రత్యేకంగా 80 బస్సులు అందుబాటులో ఉండనున్నాయి. మార్కాపురం మీదుగా మొత్తం 195 బస్సులు నడపనున్నారు. దోర్నాల నుంచి శ్రీశైలం స్పెషల్‌గా 4 బస్సులు మండల కేంద్రాలైన తర్లుపాడు, కంభం, త్రిపురాంతకం, ఎర్రగొండపాలెం నుండి వేకువజామునుండే శ్రీశైలానికి ప్రత్యేక బస్సులు.అదేవిధంగా త్రిపురాంతకం క్షేత్రానికి 6 ఆర్టీసీ బస్సులు అందుబాటులోమార్కాపురం నుండి త్రిపురాంతకం 2,యర్రగొండపాలెం నుండి త్రిపురాంతక 2,త్రిపురాంతకం నుండి ఆలయానికి 2 బస్సులు నడపనున్న ఆర్టీసీ బస్సులు భక్తులు సద్వినియోగం చేసుకొని, సురక్షితమైన, సౌకర్యవంతమైన ప్రయాణం చేసి ఆర్టీసీకి సహకరించాలని కోరిన డిపో మేనేజర్ నరసింహులు తెలిపారు.

భ్రమరాంబ డిగ్రీ కళాశాలలో 'వీడ్కోలు'

విశాలాంధ్ర-పెద్ద దోర్నాల : విద్యార్థులు తమ లక్ష్యాన్ని ఎంచుకొని, బాగా చదువుకొని, ఉన్నత శిఖరాలు అందుకోవాలని మండల విద్యాశాఖ అధికారి మస్తాన్ నాయక్ తెలిపారు. శనివారం మండల కేంద్రమైన దోర్నాలలోని శ్రీ భ్రమరాంబ డిగ్రీ కళాశాలలో విద్యార్థుల వీడ్కోలు సభ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా, మండల విద్యాశాఖ అధికారి మస్తాన్ నాయక్, మరియు దోర్నాల మండల కన్వీనర్, ఏరువా మల్లికార్జున రెడ్డి దోర్నాల ఎస్ఐ వి మహేష్‌లు పాల్గొని సభను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాల అందుకొని, మంచి భవిష్యత్తును ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. అనంతరం విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థిని ,విద్యార్థులు డాన్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్లు బట్టు సుధాకర్ రెడ్డి, మరియు బట్టు రమణారెడ్డి, లు విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శివ కోటేశ్వరరావు, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నారాయణరెడ్డి, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్, సావిత్రి, మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ ఆంజనేయులు,మరియు టిడిపి నాయకులు కొప్పుల వెంకట సుబ్బారెడ్డి, వల్లపునేని కాశయ్య, ఇరుకసాని దేవయ్య యాదవ్, గాలి నాయక్, జనసేన పార్టీ మండల కన్వీనర్ కే మురళి పాల్గొన్నారు.

రైతులు విశిష్ట గుర్తింపు నంబర్ నమోదు చేయించుకోవాలి

విశాలాంధ్ర-కొనకనమిట్ల : 19వ విడత పిఎం కిసాన్ నిధులు ఈనెల 24వ తేదీన విడుదలవుతున్న దృష్టి, రైతులందరూ విశిష్ట గుర్తింపు సంఖ్య కోసం ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారిని కే.ప్రసన్న రంగలక్ష్మి కోరారు. శనివారం మండలంలోని గార్లదిన్నె వద్దిమడుగు గ్రామాల్లో విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు కార్యక్రమాన్ని పరిశీలించి ఆ గ్రామాల రైతులకు గ్రామ సభలు నిర్వహించి అవగాహన కల్పించారు. రైతులు ఆయా గ్రామాల్లోని గ్రామ వ్యవసాయ సహాయకుల వద్దకు వెళ్లి పట్టాదారు పాస్ పుస్తకం ఆధార్ ఫోన్ నెంబర్ తీసుకొని వారి వద్ద ఫార్మర్ రిజిస్ట్రేషన్‌లో నమోదు చేయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ విస్తరణ అధికారి, ఆయా గ్రామాల గ్రామ వ్యవసాయ సహాయకులు సలోమి, తనుజ పాల్గొన్నారు.

పాఠశాలకు కుర్చీలు వితరణ

విశాలాంధ్ర-పిసిపల్లి : మండలంలోని నేరేడుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు పూర్వపు విద్యార్థి నేరేడుపల్లి గ్రామానికి ఆర్టీసీ మెకానిక్ సాదు శ్రీనివాసరావు 15 కుర్చీలు ప్రాథమిక పాఠశాలకు 2 కుర్చీలను మండల విద్యాశాఖ అధికారులు సంజీవ్ శ్రీనివాసులు చేతుల మీదుగా అందజేశారు వారు మాట్లాడుతూ విద్యార్థులు వారి సామర్థ్యాలపై నమ్మకం ఉంచు కోవాలని అప్పుడు వారిని ఎవరూ ఆపలేరన్నారు. పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థులు చేయూతన అందించటం అభినందనీయమన్నారు. ప్రధానోపాధ్యాయులు శేషారెడ్డి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు గౌస్ సర్పంచ్ పళ్ళ మల్లికార్జున స్కూల్ చైర్మన్ జగన్ రెడ్డి మల్లికార్జున ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు గ్రామస్తులు సంఘటి పిచ్చిరెడ్డి మాలకొండ రెడ్డి వెంకట్ రెడ్డి కోటిరెడ్డి గుండా బత్తిన చైతన్య పాల్గొన్నారు.

'పేస్' అధ్యాపకురాలికి డాక్టరేట్

విశాలాంధ్ర- ఒంగోలు : స్థానిక పేస్ ఇంజనీరింగ్ కళాశాలలో ఎంబీఏ విభాగం నందు అధ్యాపకురాలుగా పనిచేస్తున్న దేగల పుష్ప శ్రీ అన్నామలై విశ్వవిద్యాలయంలో పీహెచ్డీ కోసం ఇన్ఫ్లుయెన్స్ ఆఫ్ గ్రీన్ హెచ్ ఆర్ ఎం ప్రాక్టీస్ ఫర్ ఆర్గనైజేషన్ సస్టైనబుల్టీ ఇన్ కాలేజెస్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ అనే అంశంపై థీసెస్ సబ్మిట్ చేసి డాక్టరేట్ ను అందుకున్నారు. ఈ సందర్భంగా పేస్ ఇంజనీరింగ్ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ మద్దిశెట్టి శ్రీధర్ పుష్పశ్రీని అభినందిస్తూ మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. అలాగే కళాశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ జీవీకే మూర్తి, డీన్ అఫ్ స్టూడెంట్స్ అఫైర్స్ డాక్టర్ ఆర్ వీరాంజనేయులు, డీన్ ఆఫ్ అకాడమిక్స్ డాక్టర్ సి వి సుబ్బారావు, ఎంబీఏ విభాగాధిపతి డాక్టర్ మేరీ జోన్స్, ఇతర అధ్యాపక సిబ్బంది పుష్పశ్రీకి అభినందనలు తెలిపారు.

ఫార్మర్ ఐడీలపై గ్రామాల్లో అవగాహన

విశాలాంధ్ర-దొనకొండ: మండలంలో రెండు మూడు సమీప గ్రామాలను కలుపుకుంటూ ఫార్మర్ ఐడీలపై 11 అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు ఏఓ ఎన్.లక్ష్మీనారాయణ తెలిపారు. మండలంలోని కొచ్చెర్లకోట రైతు సేవా కేంద్రం పరిధిలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన శనివారం మాట్లాడారు. సాగు పొలం ఉన్న ప్రతి రైతుకు 11 అంకెల విశిష్ట సంఖ్యను అందిస్తామని, నమోదు చేసుకునే వారి ఆధార్‌తో లింకైన ఫోన్ నంబర్లకు మూడు ఓటీపీలు వస్తాయని, వాటిని సిబ్బందికి తెలిపి రైతులు సహకరించాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే పథకాలు పొందాలంటే తప్పక రైతులు తమ పొలం పాస్ పుస్తకం, ఆధార్ కార్డు, ఫోన్ నంబర్‌తో రైతు సేవా కేంద్రాలను సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో సహాయకులు ఈశ్వర్‌రెడ్డి, సచివాలయ సిబ్బంది, రైతులున్నారు.

విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షుడిగా ప్రత్తిపాటి బాల బ్రహ్మాచారి

విశాలాంధ్ర-ఒంగోలు : ప్రకాశం జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం నూతన అధ్యక్షులుగా ప్రత్తిపాటి బాల బ్రహ్మాచారి ఎన్నికయ్యారు. ఒంగోలు హౌసింగ్ బోర్డ్‌లోని బాల బ్రహ్మాచారి నివాసం వద్ద కమిటీ సభ్యులు ప్రత్తిపాటి బాల బ్రహ్మాచారిని ప్రకాశం జిల్లా విశ్వబ్రాహ్మణ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రకాశం జిల్లా విశ్వబ్రాహ్మణ నూతన అధ్యక్షులుగా ప్రత్తిపాటి బాల బ్రహ్మాచారి ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా విశ్వబ్రాహ్మణ రాష్ట్ర అధ్యక్షులు బ్రహ్మశ్రీ చేపూరి రామస్వామి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఫిరంగి చంద్రశేఖర్, ఒంగోలు నగరంలోని విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు కమిటీ సభ్యులు ప్రత్తిపాటి బాల బ్రహ్మాచారికి శుభాకాంక్షలు తెలిపారు. అధ్యక్షులు ప్రత్తిపాటి బాల బ్రహ్మాచారి మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణ సంఘ అభివృద్ధికి నా వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు సుతారం శ్రీనివాసులు, గోనుగుంట బ్రహ్మేంద్ర కుమార్, పీఎస్ బాబు, ఆదిమూలం సుబ్బారావు, వర్కింగ్ ప్రెసిడెంట్ వేల్పూరి రామారావు, రావూరి లక్ష్మయ్య, సుబ్బారావు, సుతారం సుధా, నూతక్కి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

రైతుల సమక్షంలోనే రీ సర్వే చేపట్టాలి

విశాలాంధ్ర-దొనకొండ: సంబంధిత రైతుల సమక్షంలోనే రీ సర్వే చేపట్టాలంటూ కనిగిరి ఆర్‌డీఓ జి.కేశవర్ధనరెడ్డి తెలిపారు. స్థానిక వీర వెంకటాపురం గ్రామంలో జరుగుతున్న భూముల రీ సర్వేను ఆయన శుక్రవారం పరిశీలించారు. ముందుగా మ్యాపుల ద్వారా ఆయా భూముల వివరాలను తహసీల్దార్ బి.రమాదేవి ఆర్‌డీఓకు వివరించారు. ఆర్‌డీఓ మాట్లాడుతూ సర్వే చేపడుతున్న భూముల యజమానులను పిలిపించి వారి సమక్షంలోనే కొలతలు తీయాలని, పొరపాట్లు లేకుండా నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో రీసర్వే డీటీ కెవి నాగార్జునరెడ్డి, ఆర్‌ఐ రామారావు, లైసెన్స్ సర్వేయర్ సిహెచ్.వెంకట్రావు ఉన్నారు.

నూతన ఎస్ఐని కలిసిన వైసీపీ శ్రేణులు

విశాలాంధ్ర-దొనకొండ: స్థానిక పోలీస్ స్టేషన్‌లో నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ టి.త్యాగరాజును వైసీపీ మండల మాజీ కన్వీనర్ కాకర్ల క్రిష్ణారెడ్డి ఆధ్వర్యంలో నాయకులు శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. పూలమాలలు, బొకేలు, శాలువలతో ఎస్ఐని ఘనంగా సన్మానించారు. మాజీ కన్వీనర్ కాకర్ల క్రిష్ణారెడ్డి, కర్నాటి ఆంజనేయరెడ్డి, నూనె వెంకటరెడ్డి, బత్తుల వెంకటసుబ్బయ్య యాదవ్, కాలూరి రమణయ్య, పాతకోట కోటిరెడ్డి, గొంగటి పోలిరెడ్డి, విప్పర్ల సుబ్బయ్య, కసిబిసి నాగరాజు, ఎగ్గోని క్రిష్ణారెడ్డి, వై.నాగేశ్వరరావు, వల్లపునేని వీరాచారి, పిక్కిలి అంకయ్య, కె.ప్రసాద్, డి.ఇస్మాయిల్ తదితరులున్నారు.

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు

విశాలాంధ్ర-దొనకొండ: నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవంటూ ఎస్ఐ టి.త్యాగరాజు ఆటో డ్రైవర్లను హెచ్చరించారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఆటో డ్రైవర్లకు ఎస్ఐ శుక్రవారం కౌన్సిలింగ్ ఇచ్చారు. ఆటో నడుపు ప్రతి ఒక్కరికి డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, అన్ని పత్రాలతో పాటు ఇన్సూరెన్స్ ఉండాలని, పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించరాదని, యూనిఫామ్ తప్పక ధరించాలన్నారు.

గ్రూప్-2, ఇంటర్, పది పరీక్షలకు ఏర్పాట్లు

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : గ్రూప్ - 2, ఇంటర్మీడియట్, పదవ తరగతి పరీక్షలను ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకున్నట్లు జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా చెప్పారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ఫీజులు, హాల్ టికెట్ల పరంగా యాజమాన్యాలు ఎక్కడైనా ఇబ్బందులకు గురి చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. శుక్రవారం ప్రకాశం భవనంలో జిల్లా ఎస్పీ ఏ.ఆర్ దామోదర్, జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణతో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఇందుకు సంబంధించిన వివరాలను ఆమె వెల్లడించారు.

సకాలంలో చేరుకోవాలి :

ఏపీపీఎస్సీ నిర్వహించే గ్రూప్ - 2 మెయిన్స్ పరీక్షలు జిల్లాలోని 7 సెంటర్లలో ఈ నెల 23 వ తేదీన జరుగనున్నాయన్నారు. ఉదయం మరియు మధ్యాహ్నం సమయాలలో జరిగే ఈ పరీక్షలలో 4,544 మంది అభ్యర్థులు హాజరు కాబోతున్నారని, ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను అధికారులు ఇప్పటికే పూర్తి చేసారన్నారు. ఒంగోలు మరియు నగర శివారులోని క్విస్ కాలేజీ, నాగార్జున డిగ్రీ కాలేజీ, శ్రీహర్షిని డిగ్రీ, పీజీ కాలేజీ, రైస్ కాలేజీ, పేస్ కాలేజీలలో ఈ పరీక్షలు జరుగుతాయన్నారు. ఉదయం 10 గంటలకు పరీక్ష ప్రారంభమవుతుందని, ఇందుకోసం 8:30 నుంచి 9:30 వరకు అభ్యర్థులను అనుమతిస్తామన్నారు. మధ్యాహ్నం పరీక్ష మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభమవుతుందని, ఇందుకోసం మధ్యాహ్నం 1:30 నుంచి 2:30 గంటల వరకు అభ్యర్థులు అనుమతిస్తామని కలెక్టర్ చెప్పారు. అభ్యర్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. ఈ పరీక్షలకు 15 నిమిషాలు గ్రేస్ పీరియడ్ ఉంటుందన్నారు. పరీక్ష నిడివి రెండున్నర గంటలు అని చెప్పారు. జిల్లాలో ఈ పరీక్షలు సజావుగా జరిగేలా పర్యవేక్షించేందుకు జాయింట్ కలెక్టర్ .ఆర్.గోపాలకృష్ణ కోఆర్డినేటింగ్ ఆఫీసరుగా ఉంటారని, మరో ఏడుగురు జిల్లాస్థాయి అధికారులను లైజనింగ్ ఆఫీసర్లుగా నియమించామని కలెక్టర్ తెలిపారు. మొబైల్ ఫోన్లు , స్మార్ట్ వాచీలు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు వేటినీ పరీక్షా కేంద్రంలోకి అనుమతించబోమని స్పష్టం చేశారు. అభ్యర్థులను క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాతే పరీక్షా కేంద్రంలోకి అనుమతిస్తామన్నారు. అభ్యర్థులకు అవసరమైన అన్ని మౌలిక వసతులను ఆయా పరీక్ష కేంద్రాలలో ఏర్పాటు చేసినట్లు వివరించారు. అభ్యర్థులందరూ హాల్ టికెట్ తో పాటు ఏదైనా ఒక ఫోటో గుర్తింపు కార్డును తీసుకురావాల్సి ఉంటుందన్నారు. పరీక్ష కేంద్రంలో, పరీక్ష రాసే సమయంలో అనుచితంగా ప్రవర్తిస్తే సదరు అభ్యర్థులను డీబార్ చేస్తామని, క్రిమినల్ కేసులు నమోదు చేసి న్యాయపరమైన చర్యలు కూడా తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు.

జాతీయ, రాష్ట్ర స్థాయి పోటీలకు జడ్పీ విద్యార్థులు

విశాలాంధ్ర-దొనకొండ: జాతీయ, రాష్ట్ర స్థాయి పోటీలకు స్థానిక జడ్పీ విద్యార్థులు ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయులు కె.నరసింహ రావు తెలిపారు. నెట్ బాల్‌లో జిల్లా జట్టులో ప్రతిభ చూపించిన పత్తి వెంకట లక్ష్మీనారాయణ, ఎనుబరి ప్రైజీ ఆంధ్రప్రదేశ్ జట్టుకు ఎంపికయ్యారని, ఈ నెల 23న హర్యానాలో జరుగు నెట్‌బాల్ పోటీల్లో పాల్గొంటారన్నారు. ఈ నెల 23, 24 తేదీల్లో కర్నూలులో జరుగు జూనియర్ హ్యాండ్‌బాల్ రాష్ట్ర స్థాయి పోటీలలో చంద్రశేఖర్, ఏడుకొండలు ప్రకాశం జిల్లా జట్టు తరుపున పాల్గొంటారన్నారు. వీరిని పాఠశాల హెచ్ఎం రామాంజనేయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

వైసీపీ మండల అధ్యక్షుడిగా గంగసాని

విశాలాంధ్ర-పామూరు : వైసీపీ పామూరు మండల అధ్యక్షులుగా ఎంపీపీ గంగసాని లక్ష్మి భర్త గంగసాని హుస్సేన్ రెడ్డిని నియమించారు. ఆయన గత పది సంవత్సరాల నుండి పార్టీలో చురుగ్గా పనిచేస్తున్నారు. గత ఎన్నికల వరకు వైసీపీ మండల అధ్యక్షులుగా పార్టీని నడిపించారు. అయితే పార్టీ అధికారం కోల్పోయినప్పటి నుండి పార్టీ కార్యక్రమాలు చురుగ్గా చేపట్టడం లేదు. అయినప్పటికీ మరల రెండోసారి హుస్సేన్ రెడ్డి కే మండల పార్టీ అధ్యక్ష బాధ్యతలు అప్పగించారు. నియమించిన మాజీ ముఖ్యమంత్రి, పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలను హుస్సేన్ రెడ్డి తెలిపారు. నాపై నమ్మకం ఉంచి నా నియమకానికి సహకరించిన ఒంగోలు పార్లమెంట్ ఇంచార్జి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ,దర్శి శాసనసభ్యులు, జిల్లా వైసీపీ పార్టీ అధ్యక్షులు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి, కనిగిరి వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్‌కు మండల పార్టీ నాయకులకు, కార్యకర్తలకు హుస్సేన్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

రుణాలు తీసుకునే లబ్ధిదారులు యూనిట్ నెలకొల్పాలి

విశాలాంధ్ర-వెలిగండ్ల : మండలంలో బీసీ, ఈడబ్ల్యూఎస్ రుణాలకు సంబంధించిబల్లవరం, హుస్సేన్ పురం, వెలిగండ్ల దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులతో ఆయా గ్రామాలకు వెళ్లి ఎంపీడీవో మహబూబ్ బాషా శుక్రవారం వెరిఫికేషన్ చేశారు. ఆయన మాట్లాడుతూ రుణాలు పొందిన వారు కచ్చితంగా యూనిట్ ఏర్పాటు చేయాలని తెలియజేశారు. ఇంటింటికి తిరిగి దరఖాస్తు చేసుకున్న వారితో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్డి ఒంగోలు అన్నమ్మ పంచాయతీ కార్యదర్శి శ్రావణ సంధ్య సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్సీ ఎస్టీ యాక్ట్ కేసుపై విచారణ

విశాలాంధ్ర-చీమకుర్తి : చీమకుర్తి మండలం బక్కిరెడ్డిపాలెం యానాదులపై జరిగిన దాడిలో గత వారం రోజుల క్రితం ఎస్సీ ఎస్టీ యాక్ట్ కింద కేసు నమోదు చేయడం జరిగింది. ఇందులో భాగంగా దీనిపై విచారణకు శుక్రవారం ఒంగోలు నుండి డిఎస్పి శ్రీనివాసరావు, చీమకుర్తి సిఐ సుబ్బారావు బక్కిరెడ్డిపాలెం వెళ్లి విచారణ చేపట్టారు. ఈ విచారణలో ఎమ్మార్పీఎస్ నాయకులు జడ విజయ్, ఎలమంద బాబు, పాటిబండ్ల గంగయ్య, ఇస్రర్ల శంకర్, పాటిబండ్ల వంశీ, జక్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా ఉంటా : కస్తూర్ రెడ్డి

విశాలాంధ్ర - కనిగిరి : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కనిగిరి మండల అధ్యక్షునిగా జడ్పిటిసి మడతల కస్తూరి రెడ్డిని నియమించినట్లు వైఎస్ఆర్ సిపి అధిష్ఠానం శుక్రవారం తెలియజేసింది. మడతల కస్తూరి రెడ్డి మాట్లాడుతూ మండలంతోపాటు నియోజకవర్గంలోనూ వైఎస్ఆర్ సీపీ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్న నమ్మకంతో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా నియమించినందుకు ముందుగా ఆయన నా మీద పెట్టుకున్న నమ్మకానికి జగన్మోహన్ రెడ్డికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు.

మాయమైన పేదల భూమి దస్త్రాలు

పెద్దలకు సహకరించని అధికారులు

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : కాకుల్ని కొట్టి గద్దలను మేపే పనులు చేస్తున్నారు యర్రగొండపాలెం తహసీల్దార్ కార్యాలయంలోని కొందరు అధికారులు. ప్రభుత్వం, పేదల భూములకు రక్షణగా నిలవాల్సిన వారే భక్షించేందుకు సహకరిస్తున్నారు. పెద్దలకు కొమ్ము కాస్తూ జేబులు నింపుకొంటున్నారు. ఈ క్రమంలో విలువైన దస్త్రాలకు రక్షణ కల్పించకుండా మాయం చేస్తున్నారు. నివేదిక కోరిన ఉన్నతాధికారులకు కూడా 'ఆ భూముల దస్త్రాలు లేవు' అంటూ నివేదిక పంపడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.

ఊతమిచ్చిన గత తప్పులు :

యర్రగొండపాలెం మండలం వెంకటాద్రిపాలెం రెవెన్యూలో సర్వే నం.654/1లో దాదాపు 92.56 ఎకరాలను భూపరిమితి చట్టం కింద గతంలో ప్రభుత్వం సేకరించింది. అనంతరం 1976లో పేదలకు పంపిణీ చేసింది. మరో 60 ఎకరాలను కూడా సేకరించి అటవీ శాఖకు కేటాయించింది. దీంతోపాటు సమీపంలోని రాయవరం రెవెన్యూలోనూ 151 ఎకరాల భూమిని అప్పట్లో పేద లకిచ్చారు. రాయవరం భూములను నిషేధిత జాబితాలో చేర్చిన అధికారులు.. వెంకటాద్రిపాలెన్ని మాత్రం వదిలేశారు. ఇదే అక్రమార్కులకు ఇప్పుడు కలిసొచ్చే అంశమైంది.

ఆ భూమి విలువ రూ.5 కోట్లు :

సర్వే నం.654/1లో పేదలకిచ్చిన 92 ఎకరాల భూమిలో 86 ఎకరాలను ఇటీవల ఓ ప్రైవేట్ కంపెనీ ఎకరం రూ.6 లక్షలకు కొనుగోలు చేసింది. అంటే మొత్తం దాదాపు రూ.5 కోట్ల పైమాటే. ఈ విషయమై ఫిర్యాదులు వెల్లువెత్తడంతో ఉన్నతాధికారులు స్పందించారు. సదరు భూమికి సంబంధించిన దస్త్రాలు ఇవ్వాలని కోరారు. సమాధానంగా 'ఆ భూముల రికార్డులు లేవు' అంటూ తహసీల్దార్ చెప్పడం గమనార్హం. ఇప్పటికైనా ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని తహసీల్దార్ కార్యాలయంలోని భూమి రికార్డులకు రక్షణ లేకుండా పోతుండటంపై పూర్తిస్థాయి విచారణ చేపట్టి పాలెగాళ్ల ఆగడాలకు అడ్డుకట్ట వేయాల్సిన అవసరం ఉంది.

గ్రామ సచివాలయ సిబ్బంది బయోమెట్రిక్ హాజరు నమోదు చేయాలి

విశాలాంధ్ర-పర్చూరు: గ్రామ సచివాలయ సిబ్బంది బయోమెట్రిక్ హాజరును నమోదు చేయాలని డిఎల్‌డీఓ విజయలక్ష్మీ ఆదేశించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం గ్రామ కార్యదర్శులకు సమావేశం నిర్వహించారు. డీఎల్‌డీఓ మాట్లాడుతూ సచివాలయ సబ్బంది సమయపాలన పాటించాలని, 0 నుండి ఆరు ఏళ్ళలోపు పిల్లలకు ఆధార్‌కార్డుల మంజూరుకు చర్యలు చేపట్టాలని ఐసీడీఎస్, కార్యదర్శులకు సూచించారు. గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సర్వేలపై సమీక్ష నిర్వహించి అభినందనలు తెలిపారు. సిడిపిఓ సుభద్ర, ఈఓఆర్డీ కొసనా సత్యనారాయణ, కార్యదర్శులు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి

విశాలాంధ్ర-పర్చూరు: గృహ యజమానులు పరిసరాలను పరిశుభ్రంగా ఉండాలని ఈఓఆర్డీ కొనా సత్యనారాయణ అవగాహన కల్పించారు. ప్రభుత్వం నిర్ధారించిన ఆదేశాను సారం శనివారం గ్రామంలో క్లాప్ మిత్రాలు, పారిశుధ్య కార్మికులుతో ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్ నిర్వ హించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం చెత్తనుండి సంపద సృష్టి కార్య క్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరు ఇంటి నుండి వచ్చే వ్యర్థాలను పారిశుధ్య కార్మికులకు అందించాలని సూచించారు. కార్యద ర్శులు పనులను పర్యవేక్షించాలని తెలిపారు. సేకరించిన చెత్తను సంపద సృష్టి కేంద్రాలకు తరలించారు. కార్యక్రమంలో కార్యదర్శులు ఉన్నారు.

మహిళకు రక్తదానం

విశాలాంధ్ర - అద్దంకి : రక్తహీనత సమస్యతో బాధపడుతున్న పట్టణానికి చెందిన పూసపాటి శివ పార్వతీకి వైద్యులు అత్యవసరంగా ఓ పాజిటివ్ ఎక్కించాలని చెప్పడంతో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో రోటరీ కార్యదర్శి చుండూరి మురళి సుధాకర్‌రావు స్థానిక ఫోటో స్టూడియో యజమాని పెండ్యాల ఆనందరావుని ప్రోత్సాహంతో మహిళకు శనివారం రక్తదానం చేయించారు. రక్తదాత ఆనందరావుని రోటరీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య, సభ్యులు సంధి రెడ్డి శ్రీనివాసరావు, మల్లాది శ్రీనివాసరావు ఎర్ర మౌతు రమేష్ బాబు తదితరులు అభినందించారు.

ఘనంగా బాలికల ఉన్నత పాఠశాల ఫేర్వెల్

విశాలాంధ్ర - అద్దంకి : స్థానిక ప్రకాశం ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థినిల ఫేర్వెల్ పార్టీ సెలబ్రేషన్స్ వేడుకలు పాఠశాల నందు శనివారం ఘనంగా జరిగాయి. గ్రూప్ డాన్స్‌లతో బాలికలు ప్రేక్షకులను అలరించారు. కార్యక్రమంలో పాఠశాల విద్యార్థినిలు, ఉపాధ్యాయులు, విద్యార్థినిల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఎంవీరాజుపాలెంలో 'జ్ఞానజ్యోతి'

విశాలాంధ్ర - కర్లపాలెం : కర్లపాలెం ఎంవీరాజుపాలెం హైస్కూల్‌లో అంగన్వాడీ కార్యకర్తలకు నిర్వహిస్తున్న జ్ఞానజ్యోతి కార్యక్రమం 4వ రోజుకు చేరుకొంది. ఈ సందర్భంగా మేధాభివృద్ధికి కృత్యాలు, కథ చెప్పడం ద్వారా సంభాషణ ,సామాజిక భావోద్వేగాభివృది జరుగుతుందన్నారు. పిల్లలకు జన్మదిన వేడుకలు చేయడం ద్వారా పిల్లలు బడి మానివేతను నివారించ వచ్చని రిసోర్స్ పర్సన్స్ గుదారంకయ్య, రాజేష్‌లు అంగన్వాడీ కార్యకర్తలకు వివరించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నాగమల్లేశ్వరి పాల్గొన్నారు.

ప్లాస్టిక్ వద్దు...పర్యావరణాన్ని కాపాడండి

విశాలాంధ్ర - బాపట్ల : బాపట్ల మానవత స్వచ్ఛంద సేవా సంస్థ మహిళా సమాఖ్య సంయుక్త ఆధ్వర్యంలో ప్లాస్టిక్ వద్దనండి, పర్యావరణాన్ని కాపాడండి అనే నినాదంతో ప్లాస్టిక్ రైత సమాజ స్థాపన కోసం ప్రజలలో అవగాహన కల్పించడం కోసం ర్యాలీని బాపట్ల పట్టణంలోని సరస్వతీ మెమోరియల్ బాలికల ఉన్నత పాఠశాల వద్ద బాపట్ల జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.పురుషోత్తం జండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ప్రతి ఒక్కరూ గుడ్డ సంచులను ఉపయోగించి ప్లాస్టిక్ సంచులను ఉపయోగించవద్దని పిలుపునిచ్చారు. మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ డాక్టర్ శరత్‌బోస్ మాట్లాడుతూ మనం పారేసిన ప్లాస్టిక్ నుండి సూర్య రశ్మి మూలన ఇతర రసాయనిక ప్రక్రియల మూలంగా బిస్ఫినాల్స్, థాలేట్స్ వంటి రసాయనాలు బయటికి వచ్చి మనుషులు జంతువుల శరీరాల్లో చేరి హార్మోన్ల సమతుల్యతని దెబ్బ కొట్టి పిల్లలు పుట్టక పోవటం ఊబకాయం, మెటబాలిక్ జబ్బులు అంటే మధుమేహం, రక్తపోటు మరియు క్యాన్సర్లకు కారణమవుతున్నాయన్నారు. ఈ ప్లాస్టిక్స్ క్రమేణా విచ్ఛిత్తి చెంది కంటికి కనపడని సైజ్‌లో అంటే మైక్రోప్లాస్టిక్స్‌గా రక్తంలోకి ప్రవేశించి రకరకాల జబ్బులకు కారణమవుతున్నాయన్నారు. ప్రతి ఒక్కరూ అవగాహనతో ప్లాస్టిక్ ను వినియోగించకోకుండా ప్లాస్టిక్ రహిత సమాజ స్థాపన కోసం కృషి చేయాలని కోరారు. మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు డాక్టర్ సత్యనారాయణ మాట్లాడుతూ మనం చెత్తతో మూట కట్టి పారవేసిన ప్లాస్టిక్ సంచులను ఆహారమనుకొని తిని ఆవులు గేదెలు వంటి మూగ జీవులు వాటి ప్రేగులకు అడ్డుపడటం మూలాన జబ్బులబారిన పడి చచ్చిపోతున్నాయన్నారు. మురుగు కాలువలు నిండి పోయి నీటి ప్రవాహాన్ని తగ్గించి దోమలు ఈగలు మరియు దుర్గంధం వ్యాప్తికి చెంది కాలువల నుంచి సముద్రంలోకి ప్రవేశించి సముద్ర జీవుల్ని నాశనం చేస్తున్నాయన్నారు. మహిళా సమాఖ్య అధ్యక్షురాలు మానవతా జాయింట్ సెక్రెటరీ కోలా పద్మజ మాట్లాడుతూ విద్యార్థులు తల్లిదండ్రులు మంచి అవగాహనతో ప్లాస్టిక్ వస్తువులను ముఖ్యంగా వాటర్ గ్లాస్‌లను టీ కప్పులను భోజనాలు చేసే విస్తర్ల సైతం విస్మరించి గుడ్డ సంచులను కాగితపు గ్లాసులను కప్పులను ఉపయోగించు కోవాలని విద్యార్థి దశ నుంచే పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని కోరారు. ర్యాలీ ప్రధాన వీధుల నుంచి ఆంజనేయ స్వామి గుడి స్టేట్ బ్యాంకు రోడ్డు గడియార స్తంభం జీబిసి రోడ్డు మీదగా ఎమ్మార్వో కార్యాలయం వరకు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మానవతా స్వచ్ఛంద సంస్థ ఉపాధ్యక్షులు ఎం. సుబ్బారావు, మానవత స్వచ్ఛంద సేవా సంస్థ సెక్రెటరీ ఎం ప్రసన్నాంజనేయులు, సభ్యులు గురజాల శ్రీనివాసరావు డాక్టర్ విజయ్ కుమార్ డాక్టర్ జి శాంతారామ్, హరిప్రసాద్, రఘురాం బి. అనంత కుమారి, మహిళా సమాఖ్య సెక్రెటరీ ప్రసన్న లక్ష్మి, మంజులత, కన్యాకుమారి, ట్రెజరర్ కేశవులు, వాసుదేవరావు, సూరిబాబు, జి వెంకటేశ్వర్లు బి. వంశీ దీపక్, ఏ .రవికుమార్ కే రవీంద్ర, అగ్రికల్చర్ కాలేజీ, సరస్వతీ మెమోరియల్ బాలికల ఉన్నత పాఠశాల, ఏవిఐ ఉన్నత పాఠశాల, గురుకుల పాఠశాల, ఫుడ్ ఫుడ్ అండ్ సైన్స్ టెక్నాలజీ విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఎన్సిసి ,ఎన్ ఎస్ఎస్, పోలీసులు పాల్గొన్నారు.

ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ను గెలిపించాలి

ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్

విశాలాంధ్ర - చెరుకుపల్లి : ఉమ్మడి గుంటూరు కృష్ణాజిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న కూటమి బలపరిచిన అభ్యర్థి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్‌ను గెలిపించాలని ఎంపీ లోక్‌సభ ప్రొటెం స్పీకర్ తెన్నేటికృష్ణ ప్రసాద్ అన్నారు. శనివారం ఆయన మండల కేంద్రంలోని కస్తూరి పేటలో పర్యటించి పట్టభద్రులను కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను సమర్థుడైన నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో జరుగుతున్నాయని, వీటిని చివరి వరకు కొనసా గించాలంటే ఆయనకు అన్ని విధాలుగా వెన్ను దన్నుగా ప్రతి ఒక్కరు నిలబడాలన్నారు. విజ్ఞులైన పట్టభద్రులు మొదటి ప్రాధాన్యత ఓటును రాజాకు వేసి గెలిపించాలని ఆయన అన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మల్లాది రామకృష్ణ, రాష్ట్ర బీసీ సంఘం ఉపాధ్యక్షుడు దివి రాంబాబు, పట్టణ పార్టీ అధ్యక్షుడు నాగుల పున్నారావు, విశ్వంశెట్టి శ్రీనివాసరావు, దివి శ్రీనివాసరావు, కందుల వెంకటేశ్వరరావు, సొంటి కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

ఖైదీలకు ఉచిత న్యాయ విజ్ఞాన అవగాహన

విశాలాంధ్ర - రేపల్లె : సబ్ జైలులో శిక్ష అనుభవిస్తున్న ఖైదీలు న్యాయస్థానాలలో అమలు చేస్తున్న చట్టాలు వాటి వలన కలిగే సత్ఫలితాలు గురించి ఉచిత న్యాయ విజ్ఞాన.అవగాహన కలిగి ఉండాలని రేపల్లె కోర్టు సీనియర్ సివిల్ జడ్జి టి వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం సాయంత్రం రేపల్లె సబ్ జైల్ నందు ఖైదీలకు వివిధ చట్టాల అమలు వాటి వలన కలిగే ప్రయోజనాల గురించి రేపల్లె మండల న్యాయ సేవ అధికార సంస్థఆధ్వర్యంలో ఖైదీలకు ఉచిత న్యాయ విజ్ఞాన అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ లోక్‌అదాలత్. అరెస్టులు, బెయిల్, ఉచిత న్యాయ సహాయం ఎలా పొందవచ్చు దానికి సంబంధించిన చట్టాలు గురించి ఖైదీలకు వివరించారు. భోజన వసతులు ఇతర సదుపాయాల గురించి ఖైదీలను అడిగి తెలుసుకున్నారు. న్యాయవాది కొండపల్లి శ్రీనివాసరావు, సబ్ జైలు అధికారి వెంకటేశ్వరరావు, జైలు సిబ్బంది, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

కొనసాగుతున్న అంగన్‌వాడీల శిక్షణ

విశాలాంధ్ర - రేపల్లె : జ్ఞాన జ్యోతి 120 రోజుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా శనివారం నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో సృజనాత్మకత, సామాజిక భావోద్వేగ అభివృద్ధి. శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.పిల్లలకి అనుకూలమైన బోధన, అభ్యసన సామగ్రిని రూపొందించటం, స్థానికంగా దొరికే వనరుల ను ఉపయోగించి కిట్ తయారు చేయటం, బోధన అభ్యసన సామగ్రి గురుంచి వివరించి, వాటిలోని రకాలు, ప్రయోజనాలు గురించి వివరించటం జరిగింది.కమ్యూనిటీ మొబిలైజేషన్‌లో భాగంగా అంగన్‌వాడీ కార్యకర్తలు నిర్వహించే గృహ సందర్శనలు, తల్లి తండ్రుల సమావేశాలు, తల్లుల వర్క్ షాప్ వాటిలో వారు అనుసరించవలసిన పద్ధతుల గురుంచి వివరించి అంగన్‌వాడీ కార్యకర్తలకు చెప్పటం జరిగింది. ఐసీడీఎస్ ప్రాజెక్ట్ పరిధిలో రేపల్లె మండలం నందు ఎంపీహెచ్స్ 3 వ వార్డు నందు 45 మంది అంగన్‌వాడీ కార్యకర్తలకు, ఎస్ఎస్ ఎస్ఎంఎల్ హెచ్ స్ రేపల్లె నందు 45 మంది కార్యకర్తలకు, ఉల్లిపాలెం జడ్పీహెచ్ఎస్ నందు రెండు బ్యాచ్‌లలో 92 మంది అంగన్‌వాడీ కార్యకర్తలు ఈ శిక్షణ కార్యక్రమం హాజరయ్యారని సిడిపిఓ ఎం. సుచిత్ర తెలిపారు. సూపర్‌వైజరర్ శివ జ్యోతి, ఎస్‌జిటిలు టి. సురేష్, ప్రభాకర్, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

మోదేపల్లి సొసైటీ సెక్రటరీ ఆత్మహత్య

విశాలాంధ్ర-అద్దంకి : కుటుంబ కలహాల తో పాటు అనారోగ్య కారణాలతో ఇంటిలో ఎవరూ లేని సమయంలో ఇంట్లో ఉరి వేసుకొని యువకుడు ఆత్మహత్య చేసుకొన్న సంఘటన శనివారం మధ్యాహ్నం అద్దంకిలో జరిగింది.వివరాల్లోకి వెళ్తే మండలం లోని చెరువుకొమ్ము పాలెం గ్రామానికి చెందిన మల్లాది కోటేశ్వర రావు (40) గత 15 సంవత్సరాల నుండి మండలంలోని మోదేపల్లి పిఏసిఎస్‌లో సెక్రటరీగా విధులు నిర్వహిస్తున్నారు.అయితే శనివారం మధ్యాహ్నం అభ్యుదయ నగర్ లోని మృతుడు ఉంటున్న నివాసంలో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మ హత్యకు పాల్పడి మృతి చెందారు.

ఎరువులు అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు

విశాలాంధ్ర - తాళ్లూరు: ఎరువులు, పురుగు మందులు అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని వ్యవసాయాధికారి ప్రసాద రావు అన్నారు. తాళ్లూరు మండలంలో పలు దుకాణాలను ఆయన తనిఖీ నిర్వహించారు. పశువుల మేత అధికంగా ఉన్న మండలం కనుక తాళ్లూరు మండలంలో అధికంగా అవసరం ఉంటుందని అన్నారు. రైతు సేవా కేంద్రాలకు 107.7 మెట్రిక్ టన్నుల యూరియా ఇండెంట్ పెట్టటం జరిగిందని, ప్రస్తుతం 13 టన్నులు లక్కవరం వచ్చిందని మిగిలిన రైతు సేవా కేంద్రాలకు రావాల్సి ఉందని చెప్పారు. పదోన్నతులపై పలు రైతు సేవా కేంద్రాలలో సిబ్బంది వెళ్లారని ఆ స్థానంలో డిప్యూటేషన్ పై నియమించి అత్యవసర పనులు చేయిస్తున్నట్లు తెలిపారు.

చెత్త సేకరణపై ప్రత్యేక డ్రైవ్

విశాలాంధ్ర-పెద్దారవీడు : మండలంలోని పుచ్చకాయలపల్లి,ఎస్. కొత్తపల్లి,గొబ్బూరు గ్రామాలలో పంచాయతీరాజ్ కమిషనర్ ఆదేశాల మేరకు శనివారం చెత్త వేరువేతపై ప్రత్యేక కార్యక్రమం ఈవోపిఆర్ డి కెజి ఎస్ రాజ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా జరిగే ఈ డ్రైవ్ ప్రతి శనివారం ఈ కార్యక్రమం నిర్వహిస్తామని అన్నారు గ్రామాల ప్రజలందరూ కూడా చెత్త నుండి రోడ్ల పక్కన కాలువలో వేయకుండా ఇంటి వద్దనే తడి, పొడి చెత్తగా వేరు చేసుకుని పంచాయతీ నుండి వచ్చే క్లాప్ మిత్రులకు ఇవ్వాలని తెలపడం జరిగిందని తద్వారా మన వీధి శుభ్రంగా ఉంటుందని, మన గ్రామాలు కూడా శుభ్రంగా ఉంటుందని ముఖ్యమంత్రి,ఉప ముఖ్యమంత్రి ఆలోచన ప్రకారం స్వర్ణ ఆంధ్ర,స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ,మండలంలోని గ్రామాలను స్వచ్ఛ గ్రామాలుగా మార్చుకోవాలని మండలంలోని ప్రజలందరూ సహకరించాలని కోరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచుకు, క్లాపు మిత్రులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే బూచేపల్లి పలువురికి పరామర్శ

విశాలాంధ్ర-ముండ్లమూరు : మండలంలోని ఉమామహేశ్వ పురం గ్రామానికి చెందిన వైఎస్ఆర్ సీపీ నాయకులు గొర్రె వెంకటేశ్వర్లు కుమారుడు గొర్రె బాలు ఇటీవల మృతి చెందాడు, అదేవిధంగా రోడ్డు ప్రమాదంలో గాయపడిన వేంపాడు గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి కార్యకర్తలు గండి మహేష్, గండి వీరయ్య, గండి అనిల్‌లను పరామర్శించారు. అదేవిధంగా వేముల బండ గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి కార్యకర్త కంచుమాటి ఏడుకొండలు తనకు గల పూరి గుడిసె ప్రమాదవశాత్తు నిప్పంటుకొని దగ్ధమైంది. అందులోని సామాన్లు బట్టలు, నగదు, వస్తువులు, వంట సామానులు కాలి బూడిద అయిపోయాయి. సమాచారం తెలుసుకున్న వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షుడు, దర్శి ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి వారిని పరామర్శించి ప్రమాదానికి గల కారణాలు అడిగి తెలుసుకుని వారికి ఆర్థిక సహాయం అందజేశారు, ఈ కార్యక్రమంలో వైసీపీ మాజీ కన్వీనర్ సూది దేవర అంజయ్య, వైసీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సుంకర బ్రహ్మానంద రెడ్డి, దర్శి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి రైతు అధ్యక్షుడు బంకా నాగిరెడ్డి వైసిపి యువ నాయకులు దుగ్గినేని వెంకటేష్ బా బు, చింతా శ్రీనివాస్ రెడ్డి, బిజ్జం జ్యోతి కృష్ణారెడ్డి, అంబ టి వెంకటేశ్వర రెడ్డి, మేకల వెంకటేశ్వర రెడ్డి, పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న 'గొట్టిపాటి లక్ష్మీ'

విశాలాంధ్ర-దర్శి : దర్శి నియోజకవర్గ టిడిపి ఇంచార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ఓ శుభకార్యానికి వెళ్తూ జరిగిన ఈ విషాద ఘటనను చూసి చలించి డాక్టర్ లక్ష్మీవెంటనే కారు దిగి బాధితులను అడిగి వివరాలు తెలుసుకొని వారిని ఓదార్చారు. కాలవలో కొట్టుకుపోయిన యువకుని మృతదేహాన్ని వెలికి తీసేందుకు చర్యలు తీసుకోవాలని కోరడం మరోసారి దర్శి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ ఔదార్యం చూశాం అని అక్కడి ప్రజలు మాట్లాడుకున్నారు. కురిచేడు రోడ్ లోని సాగర్ కెనాల్ వద్ద దర్శి మండలం, వెంకటాచలం పల్లి పంచాయతీ పరిధి లోని నడింపల్లి గ్రామానికి చెందిన 17సంవత్సరాల పుప్పాల వీరనారాయణ అనే వ్యక్తి ప్రమాద వశాత్తు కాలువలో పడిపోగా అటుగా వెళ్తున్న దర్శి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ అక్కడ గుమికుడి ఉన్న ప్రజలను చూసి ఆగి విషయం తెలుసుకొని వెంటనే దర్శి డిఎస్పి బి. లక్ష్మీనారాయణ , దర్శి ఎస్ఐ మురళిని ఫోన్ సంప్రదించి గజ ఈత గాళ్లను పిలిపించాలని ఆదేశించారు వీలైనంత త్వరగా ఈ కుర్రాడి ఆచూకీ తెలియజేయాలనీ అన్నారు. వారి కుటుంబ సభ్యులకు ధైర్యం ఉండాలని చెప్పారు.

తడి,పొడి చెత్తపై అవగాహన

విశాలాంధ్ర-చీమకుర్తి : ప్రతి మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర ప్రోగ్రాం పై జిల్లా పంచాయతీ అధికారి గొట్టిపాటి వెంకటనాయుడు చీమకుర్తి మండలం ఆర్.యల్. పురం సచివాలయ సిబ్బందితో డోర్ టు డోర్ వెళ్లి పొడి చెత్త తడి చెత్త సేకరణ పై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మండల పంచాయతీ ఈఓఆర్డి అధికారి అజిత, ఆర్.ఎల్. పురం సెక్రటరీ నరేంద్ర, పంచాయతీ కార్యదర్శులు సర్పంచులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఇష్టంతో చదవాలి

విశాలాంధ్ర - పర్చూరు : విద్యార్థులు కష్టపడటానికి ఇష్టపడితే సాధించలేనిది లేదని ప్రకాశం డివిజన్ సీనియర్ సూపరింటెండెంట్ అఫ్ పోస్ట్ ఆఫీసెస్ మహమ్మద్ జాఫర్ సాధిక్ అన్నారు. స్థానిక శ్రీ శాతవాహన హైస్కూల్ లో పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు సభకు సాదిక్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సాదిక్ మాట్లాడుతూ విద్యార్థులు 19సంవత్సరాల వరకు క్రమశిక్షణతో మెలిగితే 90సంవత్సరాల జీవితాన్ని ఆనందమయం చేసుకోవచ్చని చెప్పారు . విద్యార్థి దశలో చిన్న చిన్న త్యాగాలు చేయడం ద్వారా భవిష్యత్తుకు పూలబాట వేసుకోవచ్చన్నారు. ఏకాగ్రత తో ప్రణాళికా బద్ధంగా చదివితే అనుకున్న లక్ష్యాలను తేలికగా సాధించవచ్చని చెప్పారు. అనవసరమైన అంశాలపై దృష్టి తగ్గించి ముఖ్యమైన అంశాలపై దృష్టి కేంద్రకరించాలన్నారు. పదో తరగతి పరీక్షలు సమీపిస్తునందున సమయం వృధా చేసుకోవద్దన్నారు. ఉన్నత స్థాయికి చేరటానికి ఏకైక మార్గం చదువేనని గుర్తు చేశారు. ఈ సందర్భగా విద్యార్థులు నిర్వహించిన సంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో పాఠశాల కారస్పాండెంట్ తేళ్ల వెంకట రాము, తేళ్ళ అనురంజని, ప్రధానోపాధ్యాయులు కొప్పుల జాన్ బోస్, ఉపాధ్యయులు, సిబ్బంది, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బాపట్ల అసెంబ్లీ నియోజకవర్గ వైసీపీ అనుబంధ విభాగాల అధ్యక్షులు వీరే..

విశాలాంధ్ర - బాపట్ల : బాపట్ల అసెంబ్లీ నియోజకవర్గం అనుబంధ విభాగాల అధ్యక్షులను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. నియోజకవర్గ పరిధిలో 26 మందిని వివిధ విభాగాలకు కేటాయించారు. యూత్ వింగ్ అధ్యక్షుడిగా ఆట్ల మోహిని ప్రసాద్ రెడ్డి, మహిళా విభాగం అధ్యక్షురాలుగా వేల్పుల మీరాభి, రైతు విభాగం అధ్యక్షులుగా ఆట్ల నాగేశ్వరరెడ్డి, బీసీ సెల్ అధ్యక్షుడిగా పీతా వేణుగోపాల్, ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా బడుగు ప్రకాష్‌రావు, ఎస్టీ సెల్ అధ్యక్షులుగా పాకాల రాజేష్ కుమార్, మైనార్టీ సెల్ అధ్యక్షులుగా షేక్ జాకీర్ హుస్సేన్, క్రిస్టియన్ మైనార్టీ సెల్ అధ్యక్షులుగా పెరికల రూత్‌జెసిల్‌బాబు, స్టూడెంట్ వింగ్ అధ్యక్షులుగా చింతల రాజశేఖర్, పంచాయతీరాజ్ అధ్యక్షులుగా పిన్నిబోయిన ప్రసాద్, మున్సిపల్ వింగ్ అధ్యక్షులుగా షేక్ సయ్యద్‌పీర్, ఆర్టిజ వింగ్ అధ్యక్షులుగా జోగి రాజాబాబు, వాలంటీర్స్ అధ్యక్షులుగా పాలపర్తి గోపికృష్ణ, గ్రీవెన్స్ అధ్యక్షులుగా నర్రా వెంకటరావు, వాణిజ్య విభాగం అధ్యక్షులుగా నాగవరపు కృష్ణమూర్తి, వైయస్సార్ టియుసి అధ్యక్షులుగా అక్కల శ్రీనివాసరెడ్డి, అంగన్వాడీ వింగ్ అధ్యక్షులుగా కే సుగుణమ్మ, లీగల్ సెల్ అధ్యక్షులుగా బిల్లా స్టాలీవిమల్‌కుమార్, కల్చరల్ వింగ్ అధ్యక్షులుగా షేక్ మస్తాన్‌వలీ, సోషల్ మీడియా వింగ్ అధ్యక్షులుగా ఆడే రవికుమార్, ఐటీ వింగ్ అధ్యక్షులుగా దారా సునీల్‌బాబు, దివ్యాంగుల విభాగం అధ్యక్షురాలుగా మౌనిక, డాక్టర్స్ వింగ్ అధ్యక్షులుగా మచ్చా సురేష్ రెడ్డి, పబ్లిసిటీ వింగ్ అధ్యక్షులుగా ఎం శ్రీనివాస్ రెడ్డి, ఇంటలెక్చువల్ ఫారమ్ అధ్యక్షులుగా నిబ్బనపూడి ప్రకాష్, బూత్ కమిటీ అధ్యక్షులుగా దొంతిరెడ్డి కోటిరెడ్డిలను నియమించారు. ఆయా విభాగాల అధ్యక్షులుగా కేటాయించిన వారు నిబద్ధత రానున్న కాలంలో పార్టీ అభ్యున్నతికి కృషి చేయాలని వైసిపి బాపట్ల ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే కోన రఘుపతి సూచించారు. నూతనంగా నియమకమైన వారికి పలువురు అభినందనలు తెలిపారు.

సర్వేలు త్వరితగతిన పూర్తి చేయాలి

విశాలాంధ్ర-వెలిగండ్ల : ప్రభుత్వం సూచించిన సర్వేలను త్వరితగతిన పూర్తి చేయాలని ఎంపీడీవో మహబూబ్ బాషా కోరారు. శనివారం మండలంలోని రామలింగాపురం, గన్నవరం ఇమ్మడి చెరువు, రాళ్లపల్లి, గుడిపాటి పల్లి సచివాలయాలను సందర్శించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సర్వేలను త్వరితగతిన సచివాలయ సిబ్బంది పూర్తిచేయాలని అన్నారు ఈ క్రమంలో ఇమ్మడి చెరువు సచివాలయ పరిధిలో బీసీ, ఈడబ్ల్యూఎస్ రుణాలకు సంబంధించిన దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల ఇంటికి వెళ్లి పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రుణాలు పొందిన వారు కచ్చితంగా యూనిట్ ఏర్పాటు చేయాలని తెలియజేశారు,ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్డి ఒంగోలు అన్నమ్మ పంచాయతీ కార్యదర్శి శ్రావణ సంధ్య సిబ్బంది పాల్గొన్నారు.

పోలియో బాధితునికి ట్రై సైకిల్ వితరణ

విశాలాంధ్ర-పిసిపల్లి : మండలంలోని నేరేడుపల్లి గ్రామానికి చెందిన పోలియో బాధితుడు కోడూరి బ్రహ్మయ్యకు విజయవాడ గ్రామానికి చెందిన రైల్వే డ్రైవర్ చందోలు వెంకట కోటేశ్వరరావు వారి సోదరి సెనగపల్లి వెంకట సుజాత జ్ఞాపకార్థం అదే గ్రామానికి చెందిన చంద్రయ్య ప్రోత్సాహం మేరకు రూ 60 వేల రూపాయల విలువచేసి బ్యాటరీ సైకిల్ ను అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. శనివారం నేరేడుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు సంజీవి శ్రీనివాసరావు పాల్గొని బాధితునికి ట్రై సైకిల్ ను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలియో బాధితులకి ట్రై సైకిల్ ను అందించటం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శేషారావు నేరేడుపల్లి సర్పంచ్ మల్లికార్జున స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్ చాగమ రెడ్డి మల్లికార్జున గ్రామస్తులు విమల కొండారెడ్డి త్యాగం రెడ్డి మాలకొండ రెడ్డి నరాల వెంకటరెడ్డి సంఘటి కోటిరెడ్డి గుండా బత్తిన చైతన్య తదితరులు పాల్గొన్నారు.

ఆనంద్ గ్రానైట్స్ డ్రోన్ కెమెరా అందజేత

విశాలాంధ్ర-చీమకుర్తి : చీమకుర్తి ఆర్ ఎల్ పురం పరిధిలో ఉన్నటువంటి ఆనంద్ గ్రానైట్స్ అండ్ ఎక్స్‌పోర్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారు చీమకుర్తి పోలీస్ స్టేషన్కు సోషల్ రెస్పాన్సిబిలిటీ ప్రోగ్రాం కింద చీమకుర్తి సీఐ ఎం. సుబ్బారావుకు ఆనంద్ గ్రానైట్స్ మేనేజర్ కృష్ణ, కోదండ పాణిలు డ్రోన్ కెమెరా ను అందచేయడం జరిగింది. వీరికి చీమకుర్తి సీఐ ఎం. సుబ్బారావు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చీమకుర్తి ఎస్ఐ మరియు పోలీస్ కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.

ఎస్సీ,ఎస్టీ కోర్టు కేసుల్లో బాధితులకు ఉద్యోగాలు ఇవ్వాలి

-డిఆర్ఓ ఓబులేసును కోరిన దళిత నేత నీలం

విశాలాంధ్ర-ఒంగోలు: ఎస్సీ,ఎస్టీ కేసుల్లో శిక్ష పడిన కేసుల్లో తీర్పు కాపీలను తెప్పించి బాధితులకు రిలీఫ్ మరియు ఉద్యోగాలు ఇప్పించాలని ప్రకాశం జిల్లా డిఆర్ఓ ఓబులేసుని శనివారం దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షుడు నీలం నాగేంద్రరావు డిమాండ్ చేశారు. కలెక్టరేట్‌లోని డి ఆర్ వో ఛాంబర్ లో సోమవారం ఎస్సీ ఎస్టీ కోర్టు తీర్పు వెలువరించిన బూరగా రత్నబాబు హత్య కేసులో రిలీఫ్ , ఉద్యోగం తల్లి ఎస్ దేమ్మ చెల్లి సునీతకి ఇవ్వాలన్నారు. 2015 సంవత్సరంలో మార్టూరు పోలీస్ స్టేషన్లో నమోదైన క్రైమ్ నెంబర్ 76 /15 బూరగా రత్నబాబు హత్య కేసులో అప్పటి జీవో ప్రకారం 5 లక్షల 62,500 మాత్రమే రిలీఫ్ మంజూరు చేశారు అన్నారు. అప్పుడు ఎస్సీ ఎస్టీ హత్య కేసులో కూడా 75శాతం మాత్రమే రిలీఫ్ మంజూరు చేసేవారు అన్నారు. మిగిలిన 25% కోర్టు ముద్దాయిలకు శిక్ష విధిస్తేనే కలెక్టర్ 25శాతం రిలీజ్ మంజూరు చేసే వారు అన్నారు. ఈ కేసులో చనిపోయిన బూరగ రత్న బాబుకు పెళ్లి కాలేదు అందువలన డిగ్రీ చదివిన చెల్లెలు సునీతకు తనకు ఉద్యోగం ఇవ్వాలని కలెక్టరుకు అర్జీ పెట్టుకుంది అన్నారు .కానీ రత్న బాబును చేయించిన అగ్ర కులాలు తెలివిగా రత్నబాబుని ప్రేమించిన మైనా రిటీ కూడా తీరని కరిష్మా చేత తనకు ఉద్యోగం ఇవ్వాలని కలెక్టర్కు పోటీ పిటిషన్ ఇప్పించారన్నారు ఇంకా బాధ్యత కుటుంబానికి ఆర్థిక సహాయం అందకుండా అధికార తెలుగుదేశం పార్టీ నాయకులు అన్ని కుట్రలు పిటీషన్లు పెట్టించారన్నారు. రాజకీయ పోలీసుల వేధింపులు తట్టుకోలేక రత్నబాబు తల్లి చెల్లి గుంటూరు వెళ్లిపోయారు. ఈ క్రమంలో ఈనెల 18 సోమవారం ఒంగోలు ఎస్సీ ఎస్టీ కోర్టు బూరగ రత్నబాబు హత్య కేసులో 8 మంది ముద్దాయిలకు జీవిత శిక్ష విధించింది కావున ఈ కేసులో జడ్జిమెంట్ కాపీని త్వరగా తెప్పించి బాధిత కుటుంబానికి చట్ట ప్రకారం రావాల్సిన రిలీఫ్ మరియు ఉద్యోగం ఇప్పించాలని పదేళ్ల క్రితం మంజూరు చేసిన రిలీఫ్ కాపీ మరియు ఆన్లైన్ కోర్టు జడ్జిమెంట్ కాపీ డిఆర్ఓ ఓబులేసుకు నీలం నాగేంద్రరావు అందించారు. పదేళ్ల నుండి ఎస్సీ ఎస్టీ కేసుల్లో శిక్షలు పడిన జడ్జిమెంట్ కాపీలను కలెక్టరేట్కు రావట్లేదన్నారు తాను రాతపూర్వకంగా జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేసి ఎస్సీ ఎస్టీ కోర్టుక పంపించిన ఎస్సీ ఎస్టీ కోర్టు నుండి జడ్జిమెంట్ కాపీలు రాలేదన్నారు ఇటీవల కాలంలో ఎస్సీ ఎస్సీ ఎస్టీ కోర్టులో చాలా కేసులు పడ్డాయి అన్నారు కావున స్పందించిన డిఆర్ఓ ఓబులేసు ఎస్సీ ఎస్టీ కోర్టు నుండి జడ్జిమెంట్ కాపీలు తెప్పించాలని మెజిస్టీరియల్ సెక్షన్ సూపరింటెంట్ను ఆదేశించారు డి ఆర్ వో ను కలిసిన వారిలో మాల మహానాడు అధ్యక్ష కార్యదర్శులు దారా అంజయ్య కాకుమాను రవి మరియు శ్రీహరి ఉన్నారు.

సీఎం సహాయనిధి మంజూరు

విశాలాంధ్ర-ఒంగోలు: గాయపడిన గురుకుల విద్యార్థికి రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి రూ.2 లక్షలు సీఎం.ఆర్.ఎఫ్ నిధులు మంజూరు చేయించారు. రెండు రోజుల క్రితం వేడిపాలు మీద పడి టంగుటూరు జ్యోతిబాపులే గురుకుల 5 తరగతి విద్యార్థి మధుమోహన్ తీవ్రంగా గాయపడ్డాడు. ఆస్పత్రిలో విద్యార్థిని పరామర్శించిన మంత్రి డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి సీఎం. ఆర్.ఎఫ్ నిధులతో వైద్యం అందిస్తామని హామీ ఇచ్చారు. హామీ ఇచ్చిన మరుసటి రోజే ముఖ్యమంత్రి కార్యాలయంతో మాట్లాడి మంత్రి రూ.2 లక్షల సీఎం ఆర్.ఎఫ్.ఎల్.ఓసి మంజూరు చేయించారు. ఈ ఎల్. ఓ.సి ని విద్యార్థి తల్లిదండ్రులు శనివారం నాడు ఆసుపత్రి యాజమాన్యానికి అందజేశారు. ప్రత్యేక శ్రద్ధ తీసుకుని వైద్యం చేయించినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి, మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి విద్యార్థి తల్లిదండ్రుల కృతజ్ఞతలు తెలిపారు.

డిగ్రీ ఫలితాల్లో గౌతమీ విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-దొనకొండ: ఆంధ్రకేసరి యూనివర్సిటీ విడుదల చేసిన డిగ్రీ 3వ సెమిస్టర్ ఫలితాల్లో స్థానిక శ్రీగౌతమీ కళాశాల విద్యార్థులు ప్రతిభ చూపినట్లు అడ్మిన్ నాని తెలిపారు. బీకామ్ కంప్యూటర్స్‌లో 800 మార్కులకు గాను షేక్.షమీమా 709, ఏ.పెద్ద కాశమ్మ 623, జి.నరసింహారాజు 594 మార్కులు సాధించారు. బీఏ విభాగంలో 600 మార్కులకు గాను షేక్.అజీజ్ 371, పి.ఆశ్రీన్ 368, బి.యేసుబాబు 350 మార్కులు సాధించారు. వీరిని ఛైర్మన్ కె.గుండారెడ్డి, సీఈఓ నాగేంద్రబాబు, ప్రిన్సిపల్ రామయోగి, అధ్యాపకులు అభినందించారు.

వేసవిలో నీటి ఎద్దడి లేకుండా చేద్దాం...

విశాలాంధ్ర-దొనకొండ: మండలంలో సాగర్ నీటి సరఫరా గల గ్రామాలకు రానున్న వేసవిలో నీటి ఎద్దడి లేకుండా చేద్దామంటూ సెక్షన్ ఇంజినీర్ డి.బాలశంకరరావు తెలిపారు. మండలంలోని చందవరం వద్ద రెండు సమ్మర్ స్టోరేజీలను ఆయన శనివారం పరిశీలించి 85 శాతం మేర నీరు ఉన్నట్లు గుర్తించారు. రెండు చెరువుల్లో సరిపడా నీరు నింపాలని, మరమ్మతుల కారణంగా నీరు అందని గ్రామాలు ఉంటే గుర్తించి వేసవికి సరఫరా చేసేలా ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు. నీటి చౌర్యం జరగకుండా తగు చర్యలు చేపట్టాలని సిబ్బందికి సూచించారు. సమస్యలను తమ దృష్టికి తెచ్చి పరిష్కరించాలంటూ ఎస్ఈ తెలిపారు. ఆయన వెంట సీఈ చిరంజీవి, ఏఈ కిరణ్‌కుమార్, సిబ్బంది ఉన్నారు.

చిన్ననాటి స్నేహితుడికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర-కొమరోలు : చిన్ననాటి స్నేహితుడి కుటుంబం ఆర్థిక ఇబ్బందుల్లో ఉందన్న విషయాన్ని గుర్తించిన అతని స్నేహితులు ఆర్థిక సాయం అందించి అతనికి అండగా నిలిచిన సన్నివేశం కొమరోలు మండలంలో చోటుచేసుకుంది. ప్రకాశం జిల్లా కొమరోలు మండలంలోని సర్వే రెడ్డి పల్లె గ్రామానికి చెందిన దగ్గుపాటి సుబ్బయ్యకు గత మూడు సంవత్సరాల కిందట కాళ్లు సచ్చుబడి నడవలేని పరిస్థితి ఏర్పడి మూడు చక్రాల బండికే పరిమితం కాగా భార్య కూలి పనికి వెళుతూ కుటుంబాన్ని పోషిస్తుంది. వారికి ఇద్దరు అమ్మాయిలు ఒక అబ్బాయి ఉండగా వారి చదువు ఖర్చులు కూడా భారంగా మారాయి. ఇటువంటి సమయంలో అతని చిన్ననాటి పదవ తరగతి స్నేహితులు విషయం తెలుసుకొని బాధపడి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని సంకల్పంతో ముందుకు కదిలారు. 2003 - 2004లో ప్రభుత్వ హైస్కూల్లో పదవ తరగతి విద్యార్థులు ఒక గ్రూప్‌గా ఏర్పడి శనివారం సుబ్బయ్యకు సాయం అందించారు. వీరిలో రవీంద్రా రెడ్డి , హార్లీ జయరాజ్ రామయ్య, రామయ్య, సత్యం, సాంబాలు వారి ఇంటి వద్దకు వెళ్లి 31 వేల రూపాయల ఆర్థిక సాయంతో పాటు నాలుగు వేల రూపాయల నిత్యావసర సరుకులు బియ్యం, నూనె ప్యాకెట్లు కందిపప్పు లాంటివి వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా సుబ్బయ్య భార్య మాట్లాడుతూ చిన్ననాటి స్నేహితులు మా కుటుంబ పరిస్థితిని గుర్తించి ఇన్ని సంవత్సరాల తర్వాత మా కోసం ఇక్కడికి వచ్చి సాయం అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

కొనకనమిట్లలో 'స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్'

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండల కేంద్రమైన కొనకనమిట్లలో పంచాయతీ కార్యదర్శి ఎం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని సైడ్ కాలవల్లో మురుగును తొలగించారు .తడి చెత్త పొడి చెత్త పై ఇంటి యజమానులకు అవగాహన కల్పించారు .వ్యక్తిగత శుభ్రత పరిసరాల పరిశుభ్రత పై ఇంటి యజమానులకు వివరించారు. ఈ కార్యక్రమాన్ని ఈవోపీఆర్డి శ్రీదేవి పరిశీలించారు. గ్రీన్ అంబాసిడర్లు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రైతు విశిష్ట సంఖ్య నమోదు అవగాహన

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : మండలంలోని కడపరాజుపల్లి గ్రామంలో మండల వ్యవసాయ అధికారి డి. జవహర్ లాల్ నాయక్ రైతు విశిష్ట సంఖ్య నమోదు కార్యక్రమంపై రైతులకు అవగాహనా కల్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు రావాలంటే తప్పనిసరిగా రైతు గుర్తింపు కార్డులు ఉండాలని, కాబట్టి రైతులందరు రైతు సేవా కేంద్రం నందు నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ చైతన్య కుమార్, సుస్మిత పాల్గొన్నారు.

రైతు రిజిస్ట్రీ ప్రక్రియను వేగవంతం చేయండి

విశాలాంధ్ర-ముండ్లమూరు : రైతు రిజిస్ట్రీ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా వ్యవసాయ అధికారి ఎస్ శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని ముండ్లమూరు, పసుపుగల్లు గ్రామాలలో శుక్రవారం రిజిస్ట్రీ ప్రక్రియను పరిశీలించి రైతుల సమావేశంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం తహసీల్దార్ ఎల్ లక్ష్మీనారాయణ అధ్యక్షతన జరిగినది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 25వ తేదీ లోగా రైతులందరూ రైతు సేవా కేంద్రాలకు వెళ్లి, వన్ బి, ఆధార్, ఫోన్ నంబరుతో గ్రామ వ్యవసాయ సహాయకులు కలిసి మీ దగ్గర ఉన్న ఆధారాలు వారికి అందజేసిరిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. దర్శి వ్యవసాయ సహాయ సంచాలకులు(ఏడిఏ) కె బాలాజీ నాయక్ మాట్లాడుతూ రిజిస్ట్రేషన్ చేసుకున్న రైతులు 11 విశిష్ట సంఖ్య గల కార్డును పొందవచ్చు అన్నారు. ఈ కార్డు ద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ రంగానికి అందిస్తున్న పథకాలు పొందవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మహమ్మద్ ఫరూక్, ఏఈఓ వేమూరి శ్రీ కీర్తి, ఆదిమూలం స్వాతి, వీఏఏ శోభారాణి, రైతులు పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో దారపనేని

విశాలాంధ్ర-పామూరు : మండలంలోని తూర్పు కోడిగుడ్లపాడు పంచాయతీ పరిధి లోని పోతవరం గ్రామానికి చెందిన మిరియం సుబ్బరాయుడు వైదేహి దంపతుల కుమారుడు వెంకటేష్, కడప జిల్లా పోరుమామిళ్ల మండలం కమ్మవారిపల్లె గ్రామానికి చెందిన చెరుకూరి చెన్నకేశవులు లక్ష్మీదేవి దంపతుల కుమార్తె చరిత ల వివాహ వేడుకలు శనివారం రాత్రి గుంటూరు పట్టణంలోని కొమ్మినేని గార్డెన్స్ నందు అంగ రంగ వైభవంగా నిర్వహించారు. ఈ వివాహ వేడుకల్లో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ పాల్గొని వధూవరులను అక్షింతలతో ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. తూర్పు కోడిగుడ్లపాడు మాజీ సర్పంచ్ దారపనేని జనార్ధన్ రావు అండ్ బ్రదర్స్, మిరియం, గురువయ్య, నాగినేని రమేష్ బాబు, మోపాడు తెలుగుదేశం పార్టీ నాయకులు గుర్రం వెంకటేశ్వర్లు తదితరులు ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు.

హెల్మెట్ తప్పక ధరించాలి

విశాలాంధ్ర-దొనకొండ: ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పని సరిగా ధరించాలంటూ స్థానిక ఎస్ఐ టి.త్యాగరాజు తెలిపారు. జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ఆదేశాల మేరకు స్థానిక బస్టాండ్ సెంటర్‌లో ఆయన ద్విచక్ర వాహనదారులకు నియమ నిబంధనలపై అవగాహన కల్పించారు. రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు హెల్మెట్ వలన ప్రాణాలు నిలబడతాయని, పోలీసు వారి సూచనలు ప్రజల భద్రత కోసమేనని, అందరూ పాటించి సురక్షితంగా గమ్యం చేరాలంటూ ఎస్ఐ తెలిపారు. ఆయన వెంట పోలీస్ సిబ్బంది ఉన్నారు.

సమస్యలు పరిష్కరిస్తా : ఎమ్మెల్యే మాలకొండయ్య

విశాలాంధ్ర - చీరాల రూరల్ : చీరాల నియోజక వర్గంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల్ని పరిష్కరిస్తామని శాసన సభ్యులు మద్దులూరి మాలకొండయ్య అన్నారు. చీరాల టీడీపీ కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల సమస్యలు తెలుసుకుని అర్హమైన వాటిని పరిష్కరించే దిశగా కృషి చేస్తామన్నారు. ప్రాధాన్యత క్రమంలో సమస్యలు పరిష్కరిస్తామన్నారు. ప్రజల నుండి వినతి పత్రాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో తెదేపా, భాజపా, జన సేన పార్టీల నాయకులు, కార్యకర్తలు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

అంతర్జాతీయ స్థాయిలో అద్దంకి కవుల కవితలు ఎంపిక

విశాలాంధ్ర - అద్దంకి : అంతర్జాతీయ స్థాయిలో వీక్షణం (సాహితీ గవాక్షం) కాలిఫోర్నియా వారు నిర్వహిస్తున్న 15వ సాహితీ సమావేశం లో అద్దంకి పట్టణానికి చెందిన చందలూరి నారాయణ రావు రాసిన చెట్టు కళేబరం , ఆర్ వి రాఘవరావు రాసిన ప్రస్థానం కవితలు ఎంపిక కావడం జరిగిందని సంస్థ నిర్వాహకులు డాక్టర్ కే, గీతా మాధురి, గుండ్లపల్లి రాజేంద్రప్రసాద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. బాపట్ల జిల్లా సాహితీ ప్రవంతి అధ్యక్షులుగా పనిచేస్తున్న చందలూరు నారాయణరావు అద్దంకి మండలం ధర్మవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇంగ్లీష్ ఉపాధ్యా యుడిగా పని చేస్తూ గతంలో మనం కాసేపు మాట్లాడుకుందాం, మనిషి గుర్తుల్ని బ్రతికించుకుందాం అనే కవితా సంపుటితో గుర్తింపు పొందారు. ఇప్పటివరకు వీరు రాసిన 1200పైగా కవితలు పలు పత్రికల్లో అచ్చు కావడం విశేషం. వీరి కవితలు పలుసార్లు రేడియోలో ప్రసారం కావడం జరిగింది. అదేవిధంగా మరో రచయిత ఆర్ వి రాఘవరావు గతంలో పోస్టల్ డిపార్ట్మెంట్ లో పనిచేసి ఎన్నో సాహిత్య ప్రసంగాలు సినీ సాహిత్యం గురించి వ్యాసాలు రాయడం ద్వారా గుర్తింపు పొందారు. ఈ సందర్భంగా పట్టణానికి చెందిన ప్రముఖ సాహితీ విమర్శకులు అన్నమనేని వెంకటరావు ,వలివేటి సుబ్బారావు డివిఎం సత్యనారాయణ ,గాడేపల్లి దివాకర దత్తు , ఇ లపావులూరి శేష తల్ప సాయి ,మిట్ట కామేశ్వర శర్మ తదితరులు వీరి ఇరువురికి అభినందనలు తెలిపారు.

'నరిశెట్టి'ని పరామర్శించిన 'గాదె'

విశాలాంధ్ర-పర్చూరు: మండలంలోని ఇనగల్లు గ్రామానికి చెందిన పర్చూరు మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ నరిశెట్టి ఆచారిని శనివారం వైసీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి గాదె మధుసూదనరెడ్డి పరామర్శించారు. వయోభారంతో ఇంటివద్ద ఉంటున్న ఆచారి యోగక్షేమాలు తెలుసుకున్నారు. దేవరపల్లి గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు తోకల కృష్ణమోహన్ కుమార్తె ఐటీవల వివాహమైనది. పార్టీనాయకులు తోకల కృష్ణమోహన్, కటారి అప్పారావు, జగన్నాధం, లంకా శివ, రావూరి వేణు, ఉప్పలపాటి అనిల్‌చౌదరి, షేక్ అజీమ్, మువ్వల రాంబాబు, గాజుల రమేష్, కొసనా రాంప్రసాద్‌లు ఉన్నారు.

కె.ఎస్ లక్ష్మణరావు గెలుపునకు కృషి చేయండి

రైతుసంఘం నాయకులు నరసింహారావు

విశాలాంధ్ర - రేపల్లె : పట్టభద్రులందరికి నిత్యం అందు బాటులో ఉండే పీడీఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి కేఎస్.లక్ష్మణరావుకి విశాల మద్దతు ఇవ్వాలని ప్రజా సంఘాలు ప్రచారంలో రైతు సంఘం నాయ కులు పి.నరసింహారావు పిలుపునిచ్చారు. శనివారం పట్టణం, మండలంలో ప్రచారంలో పాల్గొన్న అనంతరం సీఐటీయూ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉమ్మడి కృష్ణ, గుంటూరు జిల్లాల్లో వివిధ ప్రజాసమస్యలు మీద నిరంతరం ఉద్యమాల్లో ఉంటూ ఎమ్మెల్సీగా జిల్లా పరిషత్ సమావేశాల్లో రైతాంగ సమస్యలు, వ్యవసాయ సమస్యల మీద నిరంతరం అధికారులతో మాట్లాడటం వ్యవసాయ సమస్యపై ప్రత్యేకంగా చర్చించేలాగా కెఎస్. లక్ష్మణరావు విశేష కృషి చేస్తున్నారనారు. శాసనమండలిలో ఉద్యోగ,ఉపాధ్యాయ,నిరుద్యోగ,పెన్షనర్స్,వ్యవసాయ కూలీలు,రైతాంగం సమస్యలపై పీడీఎఫ్ చేస్తున్నా కృషిని పట్టభద్రులందరూ గమనించాలని, ఉపాధ్యాయులు,పట్టభద్రులకు కేటా యించిన స్థానాల్లో రాజకీయపార్టీలు జొరబడటం ద్వారా ప్రజలహక్కులు హరించబడతాయి,ఈ నేపథ్యంలో లక్ష్మణరావు గెలుపు అంటే పట్టభద్రులు అందరు గెలుపుని ప్రజల గొంతుకను శాసన మండలిలో వినిపించాలంటే లక్ష్మణరావు గెలుపు అవసరమన్నారు. 27వ తేదీ జరుగుతున్న శాసనమండలి పోలింగ్‌లో కెఎస్.లక్ష్మణరావుకి ఒకటో ప్రాధాన్యత ఓటువేసి గెలిపించాలని కోరా రు. ఈ ప్రచారంలో పట్టణం, మండలంలో పలువు రు ప్రముఖులు విద్యాసంస్థ, తదితర ప్రవేట్ సంస్థల్లో వ్యక్తులుని కలిసి ఓటు అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో సిఐటియు బాపట్ల జిల్లా అధ్యక్షులు సిహెచ్. మణిలాల్, ప్రజా సంఘాల నాయకులు బివిల్ కె ప్రసాద్,కే.సాయి ప్రసాద్,డి.అగస్టిన్, కే.రమేష్, కె.ఆశీర్వాదం పాల్గొన్నారు.

తడి,పొడి చెత్త సేకరణపై స్పెషల్ డ్రైవ్

విశాలాంధ్ర - నిజాంపట్నం : గ్రామాలను పరిశుభ్రంగా ఉంచేందుకు అధికారులు, ప్రజలు పాటుపడాలని జిల్లా పంచాయతీ అధికారి కేవిల్ ప్రభాకర్ రావు అన్నారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్‌లో భాగంగా శనివారం నిజాంపట్నం గ్రామంలో మొదటిరోజు నిర్వహించిన ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్ లో పారిశుద్ధ్య సిబ్బంది ఇంటింటి నుండి తడి, పొడి చెత్త సేకరిస్తున్న విధానాన్ని ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలను పారిశుద్ధ్యరహితంగా, పరిశుభ్రంగా తీర్చిదిద్దేందుకు ప్రజల భాగస్వామ్యంతో అధికారులు కృషి చేయాలన్నారు.తడి, పొడి చెత్తవేరు చేసే అంశంపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు.పరిశుభ్రతే లక్ష్యంగా ప్రజలలో అవగాహన కల్పించి, వారిలో చైతన్యం తీసుకొచ్చేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. మండలంలోని అన్ని గ్రామాలలో నిర్వహిస్తున్న ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్ కార్యక్రమాన్ని ఉదయం 6 గంటల నుండి ప్రారంభించి పర్యవేక్షించాలని పంచాయతీ కార్యదర్శులకు తెలిపారు. పంచాయతీ కార్యదర్శులు అందరూ ఈ కార్యక్రమాన్ని విజయ వంతంగా పూర్తి చేయాలని డీపీఓ సూచించారు.అయనతో పాటు ఈఓపీఆర్డీ ఎం.రవి శంకర్, నిజాంపట్నం పంచాయతీ కార్యదర్శి మోడి శ్రీనివాసరావు, సచివాలయం సెక్రటరీలు, పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

ఎరువుల దుకాణాల్లో తనిఖీ

విశాలాంధ్ర - చెరుకుపల్లి : యూరియా కృత్రిమ కొరత సృష్టించి అధిక ధరకు రైతులకు అమ్ముతున్నారన్న సమాచారంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండలంలోని ఎరువుల దుకాణాలలో తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ సిహెచ్ పద్మావతి అన్నారు. శని వారం ఆమె వ్యవసాయాధికారి ఏ మహేష్ బాబు రెవెన్యూ సిబ్బందితో కలిసి రాంబట్లపాలెం గ్రామంలోని లక్ష్మీ శ్రీనివాస ట్రేడర్స్, మాధురి ఎంటర్ప్రైజెస్, దుకాణాల్లో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎరువులను ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే అమ్మాలన్నారు. అతిక్ర మించిన వారిపై చర్యలు తప్పవన్నారు. రెవెన్యూ సిబ్బంది, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

షేడ్ నెట్ వ్యవసాయంపై అవగాహన

విశాలాంధ్ర - ఒంగోలు టౌన్: షేడ్ నెట్ ద్వారా మంచి దిగుబడులు వచ్చి రైతులు లాభాల బాట పడతారని రైతులకు షేడ్ నెట్ వ్యవసాయంపై అవగాహన కల్పించాలని డిఆర్డీఏ డైరెక్టర్ టి నారాయణ అన్నారు. టిటిడీసీ కార్యాలయంలో శనివారం షేడ్ నెట్ వ్యవసాయంపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్డీఏ డైరెక్టర్ టి నారాయణ మాట్లాడుతూ జిల్లాలో 36 మండలాలలో ఈ పంటలు షేడ్ నెట్లో ఏ కాలంలో పండించుటకు అనుకూలమో తగిన నివేదిక తయారు చెయ్యాలని కోరారు. షేడ్ నెట్ , అందులో వేసే పంటలకు భీమా ఉండేలా చూడాలని ఖేతి ఫౌండేషన్ సూచించారు. జిల్లా ఉద్యాన వనశాఖాధికారి గోపినాథ్ మాట్లాడుతూ జిల్లాలో 38 మండలాలలో కూరగాయలు, పూల మొక్కలు, నర్సీరీలు పెంచే రైతులు 200 మంది వ్యవసాయ రైతులను గుర్తించినట్లు చెప్పారు. రైతులకు షేడ్ నెట్ ఉపయోగాల గురించి సబ్సిడీ గురించి తెలిపారు. ఒక్కొక్క యూనిట్ ఖరీదు రూ. 3. 22 లక్షలు ఉండగా అందులో రూ. 50 శాతం సబ్సిడీ వస్తుందని చెప్పారు. ఏపీసీఎన్ఎఫ్ డీపీఎం సుభాషిణి మాట్లాడుతూ .... రైతులు పురుగు మందులు లేని వ్యవసాయాన్ని షేడ్ నెట్స్ లో ప్రకృతి వ్యవసాయం చెయ్యాలని అలా పండించిన పంటలకు మంచి ధర లభిస్తుందని చెప్పారు. బ్యాంక్ లింకేజి డిపిఎం సునీత మాట్లాడుతూ అర్హత ఉన్న లబ్దిదారులకు షేడ్ నెట్ కు అవసరమైన రుణాన్ని బ్యాంక్ ద్వారా ఇప్పిస్తామని చెప్పారు. ఉన్నతి కోఆర్డినేటర్ ఆల సుబ్రమణ్యంయ. లైవ్ లీ హుడ్ డీపీఎం డేవిడ్ తగిన సూచనలు చేసారు. ఖేతి బృందం వై ప్రశాంత్, సీహెచ్ గణేష్, ఉద్యన వన శాఖ అధికారి తేజ తదితరులు పాల్గొన్నారు.

మేధస్ టాలెంట్ టెస్ట్‌లో విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర - నిజాంపట్నం : పవిత్ర వెల్ఫేర్ సొసైటీ ఊచవారిపాలెం, చెరుకుపల్లి మండలం వారు నిర్వహించిన బాపట్ల జిల్లా స్థాయి మేధస్ టాలెంట్ టెస్ట్‌లో నిజాంపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రతిభ కనబరిచి మూడు బహుమతులు సాధించారు. పదో తరగతి విభాగంలో మన్నెం భాగ్యశ్రీ రేఖ జిల్లా స్థాయిలో 5వ ర్యాంక్, దొంతిబోయిన వెంకట నన్నోరమ్మ జిల్లా స్థాయిలో 10 వ ర్యాంక్, 8వ తరగతి విభాగంలో పీతా సాకేత్ జిల్లా స్థాయిలో 4 వ ర్యాంక్ సాధించారు.అలాగే నిజాంపట్నం శివపురం ఎంపీపీఎస్ పాఠశాలకు చెందిన 5వ తరగతి విభాగంలో కొలగాని ఉత్ప్రేక్ష జిల్లా స్థాయిలో 5వ ర్యాంక్ సాధించారు.ఈ సందర్భంగా వారిని నిజాంపట్నం జడ్పీహెచ్ఎస్ హెచ్ఎం శివన్నారాయణ, పాఠశాల ఉపాధ్యాయులు, పలువురు ప్రత్యేకంగా అభినందించారు.

రైతులు ప్రత్యేక గుర్తింపు సంఖ్య

విశాలాంధ్ర-చెలిగండ్ల : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పథకాలు పొందాలంటే రైతులు ప్రత్యేక గుర్తింపు సంఖ్యను పొందాలని వ్యవసాయ సంచాలకులు ఈవి రమణ కోరారు. శనివారం మండలంలోని హుస్సేన్ పురం, మరపగుంట్ల, కొటాలపల్లె గ్రామాలలో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రైతు విశిష్ట సంఖ్య నమోదు (ఫార్మర్ రిజిస్ట్రేషన్) చేపించుకోవాలని తెలియపరిచారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ఫార్మర్ రిజిస్ట్రీ చేపించుకొనుటకు ప్రతి రైతు తమ సమీప రైతు సేవా కేంద్రాలలో తమ వ్యవసాయ సిబ్బందిని సంప్రదించాలని తెలిపారు. ఆధార్ కార్డ్ వలె ప్రతి రైతుకు కూడా రైతు గుర్తింపు సంఖ్యను ఇవ్వనున్నట్లు తెలిపారు. రైతులు రబీ సీజన్లో సాగుచేసిన పంటలను ఈక్రాప్ నమోదు ఈ కేవైసీ పూర్తి ఈనెల 25 లోపు చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వీ.ఏ.ఏ రైతులు పాల్గొన్నారు.